జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 11, ఏప్రిల్ 2025 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## సమర్థవంతంగా ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్

- విపత్తుల సమయంలో కీలకపాత్ర పోషించాలి
- జీఐఎస్ సమాచారాన్ని విశ్లేషించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి
- ఏపీఎస్ఏసీ సమీక్షా సమావేశంలో మంత్రి నారా లోకేష్



**ఉండవల్లి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏసీ)ను సమర్థవంతంగా తీర్చిదిద్దు తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీఎస్ఏసీ విభాగం అధికారులతో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఏసీ చేపట్టిన పలు ప్రాజెక్టుల వివరాలను, పైప్ లైన్ లో ఉన్నప్రాజెక్టుల వివరాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ వరదలు, తుపానులు వంటి మిగతా.. 2లో



## ఒప్పందం చేసుకున్న పరిశ్రమలు ఉత్పత్తి మొదలు పెడితేనే లక్ష్యాన్ని చేరుకున్నట్లు

- పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్ర స్థాయిలో కనిపించాలి
- ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్
- 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు
- మంత్రి లోకేష్ ప్రతిపాదనకు సీఎం అంగీకారం
- కొత్తగా రూ.31,167 కోట్లు పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు
- గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు
- కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 ఎస్ఐపీబీ సమావేశాలు

**అమరావతి:** రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంతముఖ్యమో... ఆ పెట్టుబడులు క్షేత్ర స్థాయిలో కార్యరూపం దాల్చడం కూడా అంతే ముఖ్యం అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనుకున్న సమయానికి ఆయా పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించడం అవసరమని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ఏదైనా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడే...ఆ సంస్థ ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందనే తేదీపై స్పష్టత తీసుకోవాలని చెప్పారు. ఆ తేదీకి అనుగుణంగా దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. మిగతా.. 2లో

# డీజీపీ.. కిస్సా కుర్సీ కా

**ఏపీ పూర్తి స్థాయి డీజీపీ ఎవరు? ఇప్పటి ఇన్చార్జి డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తానే ఎంపిక చేస్తారా? లేక సీనియారిటీని గౌరవించి మాదిరెడ్డి ప్రతాప్‌ను ఎంపిక చేస్తారా? ఆరుగురు సీనియర్ ఐపిఎస్‌లపై కఠిన నిర్ణయం తీసుకున్న చంద్రబాబు.. డీజీపీ ఎంపికపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? ఇదీ ఇప్పుడు పోలీసు-రాజకీయ శాఖలో హాట్‌టాపిక్.**

(అన్వేష్)

ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ అధికారుల మొదటి 12 మంది సీనియారిటీ జాబితాలో మొదటగా ఉన్నవారు 1991 బ్యాచ్‌కి చెందిన మాదిరెడ్డి ప్రతాప్. ఆ తర్వాత వరుసగా హరీష్ కుమార్ గుప్తా(1992) పీఎస్ఆర్ ఆంజనేయులు(1992). కె.వి.ఆర్.ఎన్. రాజేంద్రనాథ్ రెడ్డి(1992) నలిన్ ప్రభాత్(1992) మహేష్ దీక్షిత్(1993) అమిత్ గర్గ్(1993). పివి సునీల్ కుమార్(1994) కుమార్ విశ్వజిత్(1994) రవిశంకర్ అయ్యన్నార్ (1994) బాలసుబ్రమణ్యం1994) కృపానంద్ త్రిపాఠి (1994) ఉన్నారు.

హరీష్ కుమార్ గుప్తా రిటైర్మెంట్ డేట్ 2 ఆగస్టు. 2025. కానీ డిజిపి నియమకాల్లో సుప్రీం కోర్టు గైడ్లైన్స్...గత ప్రభుత్వం పాటించలేదు. ఇదే తొలిసారిగా రూల్స్ పాటిస్తూ లిస్ట్ పంపించారు. ఒకవేళ మన రాష్ట్ర ప్రభుత్వం మార్చి మూడో తారీకు తర్వాత, కేంద్ర ప్రభుత్వానికి లిస్ట్ పంపించినట్లయితే..హరీష్ కుమార్ గుప్తా 2025 ఆగస్టు 2 న రిటైర్ అవుతున్నారు కనుక..డిజిపి పదవి పొడుగింపు సాధ్యమా?

సుప్రీంకోర్టు 2006లో ప్రకాష్ సింగ్ కేసులో ఇచ్చిన తీర్పు ప్రకారం, రాష్ట్రాల డీజీపీల నియామకంలో రాజకీయ జోక్యం లేకుండా మెరిట్, సీనియారిటీ మరియు అనుభవం ఆధారంగా నియామకాలు జరగాలని స్పష్టం చేసి..డీజీపీల నియామకాలు జరగాలని ఆదేశాలు జారీ చేసింది..! ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయమే ఫైనల్..





సీనియారిటీ జాబితాలో ఉన్న ఐపిఎస్‌లు అందరి సంగతులు ముఖ్యమంత్రి గారికి బాగా తెలుసు.

మాదిరెడ్డి ప్రతాప్ 1 జూలై 2026 న రిటైర్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో సీనియారిటీ జాబిబాలో తొలి వరసలో ఉన్న మాదిరెడ్డికి డీజీపీ అవకాశం ఇస్తారా? లేదా అన్న చర్చ జరుగుతోంది. చంద్రబాబు సీఎం అయిన తర్వాత ఇప్పటివరకూ కమ్మ, ఉత్తరాది అధికారికి డీజీపీ పదవులు లభించాయి తప్ప, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అధికారులకు డీజీపీ పోస్టింగ్ దక్కలేదు. అయితే, ఆరుగురు ఐపిఎస్‌ల విషయంలో కఠిన నిర్ణయం తీసుకున్న చంద్రబాబు. డీజీపీ ఎంపిక విషయం లోనూ అంతే కఠినంగా వ్యవహరిస్తే మాదిరెడ్డి ప్రతాప్ ఎంపిక సులభమేనంటున్నారు.

కాగా మాదిరెడ్డి కూడా జగన్ బాధితుడే. జగన్ హయాంలో ఆయన కొద్దికాలం మాత్రమే ఏపిఐఐసి, ఆర్టీసీ ఎండీగా పనిచేసి, తర్వాత వెయిటింగ్‌లో ఉన్నారు. ఆ తర్వాత ఫైర్ డీజీగా నియమితులయినా మళ్లీ తర్వాత వెయింటింగ్‌లో ఉంచారు. పివి సునీల్‌ను ఆయన స్థానంలో నియమించారు.

ముక్కుసూటి అధికారి, ఏ శాఖలో పనిచేసినా తనదైన మార్కు సంస్కరణలు చూపించే మాదిరెడ్డి ప్రతాప్.. పైవారి మాటలు వినక పోవడం, ఎవరితో సంబంధాలు లేకపోవడం వల్లే ఇప్పటివరకూ లూప్‌లైన్లలో ఉన్నారన్న ప్రచారం అధికారవర్గాల్లో లేకపోలేదు.



## కామన్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు

- ఈ విద్యా సంవత్సరం నుంచే మొదలు
- దేశంలోనే మొదటిసారి
- నర్సింగ్ విద్యను గాడిలో పెట్టేందుకు పలు నిర్ణయాలు
- నవంబరు ప్రవేశాల స్థానంలో జులైలోనే ప్రవేశాలు
- నర్సింగ్ విద్య నాణ్యతపై అలసత్వాన్ని సహించమని స్పష్టం చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- నర్సింగ్ కాలేజీల ప్రతినిధులతో మూడు గంటలకు పైగా చర్చలు
- 20 ఏళ్ల తర్వాత సమస్యలపై చర్చించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన అసోసియేషన్

**అమరావతి:** రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, నిర్వహణ మరియు విద్యా నాణ్యత ప్రక్షాళనపై దృష్టి మిగతా.. 8లో




## దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి

- 13వ తేదీన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

**మంగళగిరి, మహానాడు:** మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నడుంకట్టారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొం దించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న ఈ ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

### దేశంలోనే అత్యుత్తమంగా ...

ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

### 1,15,000 చదరపు అడుగుల్లో నిర్మాణం

చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో మిగతా.. 2లో



రాహుల్..తులం బంగారం ఏమాయె సారు? 3లో



ఉగ్రవాది తహవూర్‌కు మార్క్సమ్యాన్ వాహనం 3లో



తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై కేసు నమోదు 6లో



## బాబు గారూ.. ఫీడ్ రేట్లు ఎందుకు తగ్గడం లేదు?

- ప్రభుత్వం నిర్ణయించిన రూ.220ల రేటు కూడా రైతులకు రావడంలేదు.
- ఎంపెవరింగ్ కమిటీ ఏదీ?
- ఆక్వా రైతుల సమస్యపై సీఎంకు వైసీపీ అధినేత జగన్ ట్వీట్

**అమరావతి:** ఆక్వా రైతుల సమస్యపై సీఎం చంద్రబాబు తక్షణ చర్యలు తీసుకోవాలని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలను గుర్తు చేస్తూ ట్వీట్ చేశారు.

జగన్ ట్వీట్ పూర్తి సారాంశం ఇదీ..చంద్రబాబు గారూ.. ఆక్వా రైతుల కష్టాలపై మా పార్టీ నాయకుల ఆందోళన, నా ట్వీట్ తర్వాత ఎట్టకేలకు మీరు ఒక సమావేశం పెట్టినందుకు ధన్యవాదాలు. కానీ, మీరు పెట్టిన సమావేశం ఫలితాలు క్షేత్ర స్థాయిలో ఎక్కడా కూడా కనిపించడం లేదని, ఆయా జిల్లాలకు చెందిన నాయకులు నా దృష్టికి మిగతా.. 8లో



## కార్మికులే నిజమైన వారియర్స్

- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి
- ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు గనిని సందర్శించిన కేంద్ర మంత్రి
- మైనింగ్ కార్యకలాపాలను వీక్షించిన కిషన్ రెడ్డి
- కార్మికులు, మహిళా ఉద్యోగులకు సత్కారం
- కార్మికులతో కలిసి భోజనం

**ఛత్తీస్‌గఢ్:** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు గని అయిన గెవరా గనిని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గురువారం సందర్శించారు. గనిలో జరుగుతున్న కార్యకలాపాలకు సంబంధించి అధికారులు కేంద్రమంత్రికి ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. అనంతరం స్వయంగా గనిలోకి దిగి అక్కడ భారీ మెషీన్లతో జరుగుతున్న తవ్వకాలను వీక్షించారు.

బ్లాస్ట్ ఫ్రీ సర్ఫేస్ మైనర్ సాంకేతికత ద్వారా జరుగుతున్న బొగ్గు తవ్వకాలను ఆసక్తిగా గమనించారు. ఫస్ట్ మైల్ కనెక్టివిటీ కార్యక్రమం ద్వారా పర్యావరణహితంగా జరుగుతున్న బొగ్గు రవాణాను పరిశీలించారు. మెషీన్ ఆపరేటర్లను మిగతా.. 8లో

## కాకాణిపై లుక్ అవుట్ నోటీసులు

- హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో గాలింపు

**విజయవాడ,మహానాడు:**

మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి దేశం విడిచి వెళ్లకుండా పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అన్ని ఎయిర్ పోర్టులు, సీ పోర్టులకు సమాచారం అందించారు.కాకాణితో పాటు మరో నలుగురు నిందితులు పరారీలోనే ఉన్నారు. వీరి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో ముమ్మరంగా గాలిస్తున్నారు.



క్వార్ట్జ అక్రమ మైనింగ్, అక్రమ రవాణా, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగం వ్యవహారంలో కాకాణి గోవర్ధన్‌పై కేసు నమోదయింది. రూ. 250 కోట్లకు పైగా విలువ చేసే క్వార్ట్జ్, పల్సపర్ ను విదేశాలకు ఎగుమతి చేశారనే విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు మూడుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ కాకాణి హాజరుకాలేదు. కాకాణి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఆయన క్వాష్ పిటిషన్ ను రెండు వారాలకు వాయిదా వేసింది. ఆయన ఎక్కడున్నారో ఆచూకీ తెలియడం లేదు.

## నా బ్రాండ్ యంగ్ ఇండియా

- ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్
- దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది
- సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైనది. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం. ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయి.నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరింది.




దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు.. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయి. ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారు. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారు. అలాగే ఇవాళ నేను క్రియేట్ చేసిన నా బ్రాండ్ "యంగ్ ఇండియా"

మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నాం. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 11, ఏప్రిల్ 2025 ‖



# కూల్ డ్రింక్స్ కంపెనీల షర్బత్ జిహాద్

- వచ్చిన సొమ్ముతో మసీదులు, మదర్సాలు కడుతున్నాయి
- కూల్ డ్రింక్ కంపెనీలపై రాందేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు



మార్కెట్లో కూల్ డ్రింక్‌ల పేరుతో విషాన్ని అమ్ముతున్నారని, కూల్ డ్రింక్స్ కంపెనీలు షర్బత్ జిహాద్‌కు పాల్పడుతున్నాయని యోగ గురువు రాందేవ్ బాబా ఆరోపించారు. 'కూల్ డ్రింక్ తో మీ శరీరంలోకి విషం చేరడంతో పాటు మీ జేబులోని డబ్బు మసీదులు, మదర్సాల నిర్మాణానికి వెళుతోంది' అని హెచ్చరించారు.

పతంజలి సంస్థ నుంచి తీసుకొచ్చిన రోజ్ షర్బత్ ప్రమోషన్ కోసం చేసిన వీడియోలో రాందేవ్ బాబా ఈ ఆరోపణలు చేశారు.

'ఇది షర్బత్ జిహాద్. కూల్‌డ్రింక్స్ పేరుతో కంపెనీలు అమ్ముతున్న మరుగుదొడ్లను శుభ్రం చేసే విషం నుంచి మీ కుటుంబాన్ని కాపాడండి. పతంజలి షర్బత్, జ్యూస్‌లను మాత్రమే ఇంటికి తీసుకెళ్లండి. ఈ షర్బత్ మీ ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు మీ డబ్బు గురుకులాలు, పతంజలి యూనివర్సిటీ నిర్మాణానికి ఉపయోగపడుతుంది' అని రాందేవ్ బాబా వీడియోలో సూచించారు.

జనాలకు విషాన్ని అమ్ముతూ వచ్చిన సొమ్ముతో మసీదులు, మదర్సాలు కడుతున్నాయని ఆరోపించారు.

# ఒప్పందం చేసుకున్న పరిశ్రమలు
# ఉత్పత్తి మొదలు పెడితేనే లక్ష్యాన్ని చేరుకున్నట్లు

మొదటి పేజీ తరువాయి..

గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 5వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 17 సంస్థల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.

ఐ అండ్ సీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయి. తాజా ప్రతిపాదనలతో రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటివరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి... ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనేది వివరణాత్మకంగా తదుపరి ఎస్ఐపిబి సమావేశంలో రిపోర్ట్



ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందనే వివరాలతో పోర్టల్ కూడా రూపొందించాలని స్పష్టం చేశారు.

సమావేశంలో పాల్గొన్న ఐటీ అండ్ హెఆర్డీ మినిస్టర్ లోకేష్... ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకే భూమి కేటాయింపులు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. భూములు తక్కువ ధరకు ఇవ్వడం ద్వారా మరిన్ని ఐటీ కంపెనీలను ఆకట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అందుకుతగ్గట్టు ఐటీ పాలసీని సవరించి తీసుకురావాల్సిందిగా సూచించారు.

**ఇప్పటివరకు రూ.4,71,379 కోట్ల పెట్టుబడులు :**

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన 5 ఎస్ఐపీబీ సమావేశాల్లో 57 సంస్థలకు సంబంధించి రూ.4,71,379 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపగా, మొత్తం 4,17,188 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా, కూటమి ప్రభుత్వం వచ్చాక 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించడం విశేషం.

**5వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :**

1) మా మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్: విజయనగరం జిల్లా – రూ.2,063 కోట్ల పెట్టుబడులు, 1,000 ఉద్యోగాలు
2) ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ : ఎంపీ సెజ్, నాయుడుపేట – రూ.4,200 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు
3) ఎల్జీ వెండర్స్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా – రూ. 839 కోట్ల పెట్టుబడులు, 692 మందికి ఉద్యోగాలు.
4) ప్రొటీరియల్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా – రూ. 1,055 కోట్ల పెట్టుబడులు, 515 ఉద్యోగాలు
5) స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రూ.459 కోట్ల పెట్టుబడులు, 559 ఉద్యోగాలు
6) పెట్రా సిలికాన్ ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీ సత్యసాయి జిల్లా – రూ.585 కోట్ల పెట్టుబడులు, 477 ఉద్యోగాలు
7) డిక్సాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా, కడప జిల్లాలు
8) అవిశా ఫుడ్స్ అడ్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కృష్ణా జిల్లా – రూ.500 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు
9) రామ్కో సిమెంట్స్ : నంద్యాల జిల్లా – రూ.478 కోట్ల పెట్టుబడులు, 550 ఉద్యోగాలు
10) హెచ్ఎఫ్‌సీఎల్ & ఎంఎండబ్ల్యుఎల్ : శ్రీ సత్యసాయి జిల్లా – రూ.1,198 కోట్లు, 870 ఉద్యోగాలు
11) టాప్‌స్టోన్ మెటల్స్, అలాయ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీకాకుళం జిల్లా – రూ. 32 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు
12) టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ : విశాఖపట్నం – రూ.1,370 కోట్ల పెట్టుబడులు, 12,000 ఉద్యోగాలు
13) ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం – రూ.5,728 కోట్ల పెట్టుబడులు, 2,500 ఉద్యోగాలు
14) జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ : కర్నూలు జిల్లా, 88 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్, రూ. 660 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు
15) రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం జిల్లా, 540 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్, రూ.3,000 కోట్ల పెట్టుబడులు, 1,860 ఉద్యోగాలు
16) చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా, 700 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.2,450 కోట్ల పెట్టుబడులు, 2,400 ఉద్యోగాలు
17) చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీ సత్యసాయి జిల్లా, 2,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.7,000 కోట్ల పెట్టుబడులు, 6,900 ఉద్యోగాలు

# దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి

మొదటి పేజీ తరువాయి..

1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్ లో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు మూడు ఆప రేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.



**యువగళం హామీ ఇది..**

యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో మాట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేష్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

**దశాబ్దాల కల**

1986లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత అన్న ఎన్టీఆర్ మంగళగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. కాలక్రమేణా ఆసుపత్రి నిరాదరణకు గురికావడంతో కేవలం ఓపీ సేవలకు మాత్రమే పరిమితమైంది. అనేక సంవత్సరాలుగా మంగళగిరి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలంటూ ప్రజలు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎంతోమంది పాలకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా ఫలితం లేదు. మంత్రి నారా లోకేష్ రాకతో ఆసుపత్రి కల సాకారం కానుంది. మంగళగిరిలో ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవనం శిథిలం కావడం, ఇతర ఇబ్బందుల నేపథ్యంలో ప్రభుత్వ వైద్యశాలను చినకాకానికి మార్చి వైసీపీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలాన్ని కేటాయించారు.

**అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి**

దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషిచేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో మూడువేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్ లో రూ.వెయ్యికోట్ల ఆస్తిపై శాశ్వత హక్కు కల్పిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందించేందుకు త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. వీటితో పాటు చెరువులు, పార్క్ లు అభివృద్ధి చేయనున్నారు. కల్యాణ మండపాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నారు. ఎన్నికలకు ముందే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 26 అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నారా లోకేష్ ప్రజల మనస్సు గెలుచుకున్నారు.

# ఒక తాత.. ఒక మనవడు.. ఒక మంగళగిరి

(బాబు)

వాళ్ల తాత తరువాత తనే పట్టించుకొన్నాడు

మా మంగళగిరి ప్రజల కష్టం ఎవరికీ తెలియదు. ఒక మంచి ఆసుపత్రి కోసం తరాలుగా ఎదురుచూస్తున్నాం. చిన్న జబ్బు వచ్చినా పక్క ఊరికి వెళ్లాల్సిన దుస్థితి. ఎంతో మంది నాయకులు మారినా, మా గోడు వినే నాథుడు కరువయ్యాడు.

కానీ... ఈసారి మా లోకేష్ బాబు గెలిచాక మాకు ఆశ కనిపించింది. మా కష్టాలు మా మనసుతో చూశారు. 91 వేల ఓట్లతో గెలిపించి శాసనసభకు పంపిస్తే, మమ్మల్ని గుండెల్లో పెట్టుకున్నారు. మా 30 ఏళ్ల కలను నిజం చేసేందుకు ఆయన పడుతున్న తపన చూస్తుంటే కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి.

**మా ఊరి ఆసుపత్రి... దేశానికే ఆదర్శం అంట!**

చినకాకాని దగ్గర మా ఆసుపత్రి కోసం స్థలం చూశారు. ఏకంగా లక్షా పదిహేను వేల చదరపు అడుగుల్లో భలే పెద్ద భవనం కడుతున్నారట! కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉండే అన్ని సౌకర్యాలు మా ఊరి ఆసుపత్రిలో కూడా ఉంటాయంటే నమ్మబుద్ధి కావడం లేదు. డాక్టర్లు, నర్సులు హాయిగా పనిచేసేలా, రోగులు త్వరగా కోలుకునేలా



అన్ని ఏర్పాట్లు చేస్తున్నారట. ఏడాదిలోపే మా ఆసుపత్రి రెడీ అయిపోతుందంటే... ఇది కలా నిజమా అనిపిస్తోంది!

**అన్ని జబ్బులకూ ఒకే చోట వైద్యం - ఇకపై దూరమెళ్లాల్సిన పనిలేదు!**

గుండె డాక్టర్ దగ్గరికా, పిల్లల డాక్టర్ దగ్గరికా, కాన్పుల కోసం వేరే ఊరికా... ఇకపై ఆ తిప్పలు ఉండవు. అన్ని రకాల వైద్యం ఒకే చోట దొరుకుతుంది. ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్... అంతేకాదు, మా పిల్లల కోసం తలసేమియా వార్డు, మానసిక ఇబ్బందులున్న వాళ్ల కోసం ప్రత్యేక సెంటర్ కూడా పెడుతున్నారట. మా లోకేష్ బాబుకు ఎంత మంచి మనసో కదా!



**పాదయాత్రలో ఇచ్చిన మాట... గుండెల్లో పెట్టుకున్నాడు!**

యువగళం పాదయాత్రలో మా ఊరికి మంచి ఆసుపత్రి కట్టిస్తానని లోకేష్ బాబు మాటిచ్చారు. అధికారంలోకి రాగానే ఆ మాట నిలబెట్టుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని, పవన్ కళ్యాణ్ గారిని ఒప్పించి నిధులు తెచ్చారట. మా కోసం ఆయన ఎంతగానో పోరాడుతున్నారని మాకు తెలుసు.

**మా ఊరి ఆసుపత్రి... మా గుండె చప్పుడు!**

ఎన్టీఆర్ మొదలుపెట్టిన ఆసుపత్రిని పట్టించుకునే నాథుడు లేక ఎన్నో ఏళ్లు మూతపడే దుస్థితికి చేరుకుంది. ఎంతో మంది నాయకులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. కానీ లోకేష్ బాబు రాకతో మా ఆశలు చిగురించాయి. మా ఊరి ఆసుపత్రి మళ్లీ కళకళలాడుతుంది. మా పిల్లలకు మంచి వైద్యం అందుతుంది. ఇప్పటికే నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ, భూగర్భ డ్రైనేజీ వంటి అనేక అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. పార్కులు గట్రా పూర్తయ్యాయి. మా నరసింహ స్వామి గుడి నుండి వీధి వీధీ అభివృద్ధి చేస్తున్నారు. రాష్ట్రం అంతా మా మంగళగిరి మీద దిష్టిపెట్టేలా అభివృద్ధి చేస్తున్నారు. గతంలో ఓడించినందుకు పశ్చాత్తాపపడేలా చేస్తున్నాడు.

లోకేష్ బాబు కేవలం ఒక నాయకుడు కాదు... మా ఊరి ఆశాకిరణం. మా కష్టాల్లో పాలుపంచుకునే ఒక మంచి మనిషి. ఆయన చేయి తిరిగితే మంగళగిరి స్వర్గధామం అవుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు! మా గుండెల్లో ఆయన స్థానం ఎప్పటికీ పదిలంగా ఉంటుంది!

**- మంగళగిరి ఓటరు**

# సమర్థవంతంగా ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్



మొదటి పేజీ తరువాయి..

విపత్తుల సమయంలో ఏపీఎస్ఏసీ రియల్ టైం డేటాను ప్రభుత్వానికి అందించి కీలకపాత్ర పోషించాలని అన్నారు.


విపత్తు నిర్వహణ సంస్థతో కలిసి పనిచేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుని జీఐఎస్ సమాచారాన్ని విశ్లేషించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. నాణ్యమైన, కచ్చితమైన జీఐఎస్ సమాచారాన్ని ఇస్రో, గూగుల్ వంటి సంస్థల నుంచి సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, ఐఎఫ్ఎస్ స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, సైంటిస్టులు ఏ.కన్నన్, జి.ప్రసాదరావు, శ్రీమతి వాణి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం లేకపోయినా అహంకారం ప్రదర్శిస్తున్న వైకాపా నాయకులు

**- ఎమ్మెల్యే ధూళిపాళ్ళ**

పొన్నూరు, మహానాడు:

చేసిన దుర్మార్గాలకు, అరాచకాలకు ప్రజలు అధికారాన్ని తొలగించి ఇంట్లో కూర్చోబెట్టిన వైసీపీ నాయకులకు అహంకారం మాత్రం తగ్గలేదు. ఇందుకు నిదర్శనమే మాజీ ఎంపీ గోరంట్ల మాధవ వ్యవహారం... పోలీసుల సమాచారం లేనిదే మాధవ్ సంఘటన స్థలానికి ఏ విధంగా చేరుకున్నాడు పోలీసులలో ఉన్న వైసీపీ సానుభూతిపరుల సమాచారంతోనే మాధవ్ కిరణ్ వెహికల్ ని ఫాలో అవుతూ వచ్చి పోలీసుల సమక్షంలో దాడి చేశాడు. యూట్యూబర్ చేబ్రోలు కిరణ్ వైసీపీ నాయకుల కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కూటమి ప్రభుత్వమే స్పందించి చట్టపరంగా కిరణ్ ను శిక్షించేందుకు అరెస్టు చేసి చిత్తశుద్ధి నిరూపించుకుంది. కానీ పోలీస్ కస్టడీలో కిరణ్ పై దాడికి పూనుకోవటానికి గోరంట్ల మాధవ్ చేసిన దుస్సాహసం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ. చేబ్రోలు కిరణ్‌ను అరెస్టు చేసిన తదనంతరం కిరణ్ తరలించే మార్గాలు ప్రాంతాలు గోరంట్ల మాధవకు ఎలా తెలిసాయని ముందస్తు పథకం ప్రకారమే



గోరంట్ల మాధవ్ కస్టడీలో ఉన్న కిరణ్‌పై దాడికి పాల్పడ్డాడు.

దీనిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి కిరణ్‌ను తరలిస్తున్న మార్గాలను వైసీపీ నాయకులకు తెలియజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని లేదంటే పోలీస్ కస్టడీలో కిరణ్‌పై జరిగిన దాడి పోలీసుల వైఫల్యమే.





# నా బ్రాండ్ యంగ్ ఇండియా

మొదటి పేజీ తరువాయి..

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నాం.

ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉంది. దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబో




తున్నాం. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం.



ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోంది. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్ ను తీర్చి దిద్దాలి. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలి పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలి. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

డిజిటల్ న్యూస్ పేపర్
శుక్రవారం 11, ఏప్రిల్ 2025
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com



జనం గుండె చప్పుడు
# మహానాడు
03
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 11, ఏప్రిల్ 2025

## తాత మనవళ్ల అనుబంధం..
# అమరావతికి శుభారంభం!

(బాబు భూమా)

విభజన అనంతరం తొమ్మిది నెలలకు తొలి ఉగాది వేడుకలు అమరావతిలోని అనంతవరంలో ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మామిడికాయతో సహా అన్ని రుచుల ఉగాది పచ్చడిని ఆస్వాదించారు. ఆ పండుగ వేళ నాయుడుకు మరో శుభవార్త అందింది – ఆయన తాతయ్య అయ్యారని! లోకేశ్, బ్రాహ్మణి దంపతులకు కుమారుడు జన్మించాడు.

పదేళ్లు గడిచాయి.

ఈ ఏడాది అమరావతిలో ఉగాది వేడుకలు పదిరోజుల క్రితం జరిగాయి.

ఇవ్వాళ..

"ఇంతింతై వటుఁడింతయై మరియుఁ దానింతై నభోవీధిపై
నంతై తోయద మండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంతయై ధ్రువుని పైనంతై మహర్వాటిపై
నంతై సత్య పదోన్నతుండగుచు బ్రహ్మాండాంత సంవర్ధియై !!"

అని పోతన వర్ణించిన వామనుడి వలె, పదేళ్ల మనవడు తాతలాగే తల వంచి కొబ్బరికాయ కొడుతూ పూజలన్నీ చేశాడు. రాజధాని అమరావతిలోని వెలగపూడిలో తమ ఆనందమైన కుటుంబం కోసం నిర్మించుకుంటున్న గృహ శంకుస్థాపనకు మనవడు తోడుగా నిలిచాడు.



విభజన తర్వాత అమరావతిని రాజధానిగా నిర్ణయించి, అక్కడే నివసిస్తూ పాలన సాగించారు చంద్రబాబు. 2019 వరకు రాజధాని నిర్మాణంపైనే దృష్టి సారించిన ఆయన, 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చాక నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణాలు మొదలుపెట్టారు. దేశ, విదేశీ సంస్థలను రప్పించి అమరావతిని గొప్ప రాజధానిగా తీర్చిదిద్దుతున్నారు.

తాజాగా, వెలగపూడి సచివాలయం వెనక కొనుగోలు చేసిన భూమిలో కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు భూమి పూజ చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా ఇక్కడ ఇల్లు నిర్మించుకోవడంతో ప్రజల్లో నమ్మకం, భరోసా ఏర్పడ్డాయి.

అమరావతిపై కుట్రలు జరిగినప్పుడు రైతులకు, ప్రజలకు మద్దతుగా నిలిచిన చంద్రబాబు, ఇప్పుడు సొంతిల్లు నిర్మించుకోవడం పట్ల రాజధాని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అమరావతిలో జోరందుకున్న నిర్మాణ పనులు, చంద్రబాబు నివాసంతో ఈ ప్రాంతానికి కొత్త శోభ వస్తోంది.

కొన్ని కొన్ని.. జరగాల్సినవే ఆ సమయంలో జరుగుతాయి అనిపిస్తుంది.

లోకాలన్నిటినీ పాలించే ఇంద్రుడున్న దేవతల రాజధాని అమరావతిపై రాక్షసులు దండయాత్ర జరిగినా, విశ్వం యొక్క సమతుల్యత కాపాడబడుతుంది. దానిపై రాక్షసులు విజయం సాధిస్తే, అది భూ లోకంతో సహా ఇతర లోకాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ధర్మం క్షీణించి, అధర్మం పెరిగే అవకాశం ఉంది. కానీ, అమరావతిపై రాక్షసుల దండయాత్ర అంతిమంగా వారి ఓటమికి మరియు దేవతల విజయానికి దారితీసింది.

ఇక్కడ కూడా ధర్మం గెలిచింది. ఇంద్రుడు ప్రతిష్టించిన భూలోక అమరలింగేశ్వర పాదాల వద్ద వీరి గృహ నిర్మాణంతో పాటు లక్షలాది ప్రజల నివాసాలు కూడా మొదలై ఆంధ్రులు గర్వపడే రాజధానిగా అమరావతి విరాజిల్లుతుంది. ఆంధ్రా సంక్షేమానికి కల్పవృక్షంగా మారడానికి అమరావతి శరవేగంగా అడుగులు వేస్తోంది.

● సెంటిమెంట




# రాహుల్..తులం బంగారం ఏమాయ సారు?

- **రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన వదువరుల వినూత్న నిరసన**
- **రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్లకార్డు ద్వారా పెండ్లిలో వినూత్నంగా నిరసన తెలిపిన ముఖరా కే గ్రామ నూతన వదువరులు కాంబ్లె ఆమోల్ గీతాంజలి**

అది ఎన్నికల సమయం. తెలంగాణ ఇచ్చిన తన పార్టీని గెలిపించుకునేందుకు.. కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ, ఆయన సోదరి ప్రియాంక, నాటి పీసీసీ చీఫ్ రేవ ంత్‌రెడ్డి కాళ్లకుబలపాలు కట్టుకుని, తెలంగాణ నలుచెరుగులా ప్రచారం చేశారు. ఆ సందర్భంగా కల్యాణలక్ష్మితోపాటు.. కొత్తగా పెళ్లిచేసుకున్న వారికి తులం బంగారం ఇస్తామని ముగ్గురూ ముచ్చటగా ప్రమాణాలు చేశారు.

వెళ్లిన ప్రతిచోటా అదే హామీ గుప్పించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. రేవంత్ సీఎం అయి 15 నెలలయి పోయింది. కానీ ఇప్పటిదాకా తులం బంగారం ముచ్చట లేదు. విపక్షాలు ప్రశ్నిస్తే జవాబు లేదు.

సరే ఇక వారితో పనికాదనుకున్నారే ఏమో.. ముఖరా కే గ్రామానికి చెందిన ఓ నూతన వధూవరులు.. ఏకంగా తులంబంగారం ఏమాయసారూ? అంటూ ప్లకార్డులతో వినూత్న నిరసన తెలిపారు. ఇప్పుడు ఇది సోషల్‌మీడియా తెగ వైరల్ అవుతోంది. అసలే సమస్యలతో సతమతమవుతున్న రేవంత్ సర్కారుకు ఈ 'మహిళా సెంటిమెంట' అదనపు శిరోభారమే

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో తమ ప్రభుత్వం వస్తే పెళ్ళైన ప్రతి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామన్నారు కానీ అధికారంలో వచ్చి 15 నెలలు అవుతున్న తులం బంగారం ఇస్తలేరు. తులం బంగారం హామీ బోగస్ అయ్యింది. పెళ్ళైన ఆడపిల్లకు ఇప్పటికైనా తులం బంగారం ఇవ్వాలని నూతన వదువరులు ప్లకార్డులు పట్టుకొని ముఖరా కే గ్రామ నూతన వదువరులు కాంబ్లె ఆమోల్ గీతాంజలి నిరసన తెలిపారు.

తులం బంగారం దేవుడేరుగు. ఉన్న కల్యాణ లక్ష్మి ఇస్తలేరని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెళ్ళైన ఆడబిడ్డకు మోసం చేస్తున్నాడని , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు బోగస్ అయ్యాయని నిరసన తెలిపారు.

కేసీఆర్ ఆడబిడ్డకు మేనమామ లాగ ఆదుకొని.. లక్ష రూపాయలు కల్యాణ లక్ష్మి సమయానికి ఇస్తుండే. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇస్తలేదని, ఇప్పటికైనా పెండ్లి అయినా ప్రతి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం ఇవ్వాలని గురువారం ముఖరా కే గ్రామంలో జరిగిన పెళ్ళిలో నూతన వధూవరులు కాంబ్లె ఆమోల్ గీతాంజలి, వారి తల్లిదండ్రులు నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్ గ్రామస్తులు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో ప్రజా పాలన

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్:** కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. దేశానికి జ్యోతిబాపులే అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహోన్నతమైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహోన్నతుడాయన.కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని, పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతి బాపులేను స్మరించుకుంటూ ప్రగతి భవన్‌కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యాకు ఇచ్చిన ప్రాధాన్యతతో వెనుకబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళ్తున్నాయి.

## తెలంగాణలో మరో వారం
# వింత వాతావరణం

- ఉదయం ఎండ.. మధ్యాహ్నం వాన.. రాత్రికి చలి

**హైదరాబాద్:** రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవు తుండడంతో గాలిలో తేమ శాతం పెరిగి అక్కడక్కడా క్యూమిలో నింబస్ మేఘాలు ఏర్పడుతున్నాయి. మేఘాలు చల్లబడి గాలి దుమారంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో గురువారం (ఏప్రిల్ 10) మధ్యాహ్నం నుంచి సాయంత్రం అంటే 3 గంటలన నుంచి 6 గంటల వరకు రైన్ అలెర్ట్ ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది.

అల్పపీడన ప్రభావం తెలంగాణపై స్పష్టంగా కని పిస్తోంది. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా క్యుమిలో నింబస్ మేఘాలు కమ్ముకున్నాయి. దీంతో గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన



వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. దీంతో ఈ జిల్లాల్లో వచ్చే మూడు గంటల పాటు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం

- జైభీమ్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల మేరకు సమానత్వం, సామాజిక న్యాయం లక్ష్యాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంబేద్కర్ కలలుకన్న సమాజాన్ని నిర్మించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ ఛైర్మన్ డాక్టర్ వీసాల మల్లేష్ ఆధ్వర్యంలో జైభీమ్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం నాడు మంత్రిగారు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు నగరంలో నిర్వహించే నూటు-బూటు ర్యాలీని జయప్రదం చేయాలని అన్నారు. బషీర్ బాగ్‌లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరుగుతుంది.



పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ ఛైర్మన్ డాక్టర్ వీసాల మల్లేష్, కో ఆర్డినేటర్ రాపోలు రాములు, కన్వీనర్లు బొమ్మర స్టాలిన్, గజ్జల మల్లిఖార్జున్, వరలక్ష్మి , బోరెల్లి సురేష్ తదతరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాది తహవూర్‌కు మార్క్‌మ్యాన్ వాహనం

- **ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ అప్రమత్తం**
- **వర్చువల్‌గా కోర్టు ముందు హాజరు**
- **అత్యున్నత స్థాయి భద్రత**

**ముంబై,మహానాడు:**
అమెరికా అప్పగించిన 26/11 ముంబై ఉగ్రవాద దాడి నిందితుడు తహవూర్ రాణా రాకకు ముందు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. పాకిస్తాన్ సంతతికి చెందిన కెనడా జాతీయుడు రాణాను పాలం విమానాశ్రయం నుండి బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో జాతీయ దర్యాప్తు సంస్థ ప్రధాన కార్యాలయానికి తరలిస్తారని సమాచారం.

ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్‌ను అప్రమత్తంగా ఉంచారు. స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ కమాండోలను ఇప్పటికే విమానాశ్రయంలో మోహరించారు. రాణా బుల్లెట్ ప్రూఫ్ కారుతో పాటు కాన్వాయ్‌లో సాయుధ వాహనాలు ఉంటాయని వర్గాలు తెలిపాయి. బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు, "మార్క్‌మ్యాన్" వాహనాన్ని కూడా సిద్ధంగా ఉంచారు. "మార్క్‌మ్యాన్" వాహనం అత్యంత సురక్షితమైన మరియు సాయుధ కారు, ఇది ఎలాంటి దాడినైనా తట్టుకోగలదు.

దీనిని సాధారణంగా భద్రతా సంస్థలు తీవ్రవాదులు మరియు గ్యాంగ్‌స్టర్లతో సహా అధిక-ప్రమాదకర వ్యక్తులను కోర్టులు లేదా ఏజెన్సీ కార్యాలయాలకు రవాణా చేయడానికి ఉపయోగిస్తాయి. అరెస్టు అయిన దాదాపు 16 సంవత్సరాల తర్వాత అమెరికా నుండి రప్పించబడుతున్న రాణాను, అతను రాగానే జాతీయ దర్యాప్తు సంస్థ అధికారికంగా అరెస్టు చేస్తుంది .

ఆ తర్వాత అతన్ని వర్చువల్‌గా కోర్టు ముందు హాజరుపరిచి, ఆపై జ్యుడీషియల్ కస్టడీలోకి తీసు కుంటారు. పాకిస్తాన్ మాజీ సైనిక సిబ్బందిని తీహార్ జైలులోని హై సెక్యూరిటీ వార్డులో ఉంచుతారు. జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో, 26/11 దాడుల వెనుక పాకిస్తాన్ రాష్ట్ర నాయకుల పాత్రను నిర్ధారించ డానికి రాణాను ప్రశ్నించే అవకాశం ఉంది.

మరో వైపు తహవూర్ రాణాపై ఎన్ఐఏ నమోదు చేసిన కేసును వాదించడానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నరేందర్ మాన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఎన్ఐఏ స్పెషల్ కోర్టులు, అప్పిలేట్ కోర్టుల్లో ఆయన వాదనలు వినిపించనున్నారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ నోటిఫై చేసింది. ఈ నోటిఫికే షన్ విడుదలైన తేదీ నుంచి 3 సంవత్సరాల పాటు లేదా కేసు విచారణ పూర్తయ్యే వరకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నరేందర్ మాన్ కొనసాగనున్నారు.

# డీఎస్సి స్పోర్ట్స్ కోటాలో అవినీతి

- గ్రూప్ 1 ఫలితాల్లో గోల్ మాల్
- కాంగ్రెస్ అంటేనే కరప్షన్
- కాంట్రాక్టర్ల దగ్గర 20 పర్సంటేజ్
- ఏంది ఈ ఘోరం?
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**
డీఎస్సి స్పోర్ట్స్ కోటలో అవినీతి జరిగిందని ఆధారాలను సైతం సేకరించి అభ్యర్థులు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రిజర్వేషన్ క్యాటగిరీల్లో మొదట 33 మందిని భర్తీ చేసినప్పుడు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన అనేక మంది అభ్యర్థులను కాదని, ఎటువంటి ప్రతిభ చూపకుండా దొంగ సర్టిఫికెట్లు పెట్టినటువంటి వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చారు.




పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయని ఆరోపణలు వచ్చినా, పిర్యాదులు చేసినా మూడు సార్లు సర్టిఫికెట్లు పరిశీలించి కూడా ఇప్పటికి ఆ నివేదికను ప్రభుత్వం బయట పెట్టడం లేదు. ఓపెన్ క్యాటగిరి లో ఉన్న 63 మందిని ఎప్పుడు భర్తీ చేస్తారని, ప్రతి రోజు అభ్యర్థులు ప్రభుత్వ ఆఫీస్ ల చుట్టూ చెప్పులు అరిగేలా ప్రదక్షిణాలు చేస్తున్నా కనీసం సమాధానం చెప్పేటోడే లేదు.

ఒకవైపు గ్రూప్ 1 ఫలితాల్లో గోల్ మాల్ మరోవైపు డీఎస్సి స్పోర్ట్స్ కోటాలో అవినీతి. ఏంది ఈ ఘోరం? కాంట్రాక్టర్ల దగ్గర 20 పర్సంటేజ్, పెన్షనర్ల దగ్గర పర్సంటేజ్, పర్మిషన్ కి పెమెంట్స్, పథకాల వర్తింపు కోసం పైసలు, ఉద్యోగాల భర్తీలో డబ్బులు చేతులు మారడం ఇలా కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని మరోసారి రుజువు చేసుకున్నారు. ప్రభుత్వం వెంటనే డీఎస్సి స్పోర్ట్స్ కోట పై విచారణ చేపట్టి వాస్తవాలను తేల్చి, స్పోర్ట్స్ కోట ఉద్యోగాల్ని తక్షణమే భర్తీ చేయాల్సిందిగా, స్పోర్ట్స్ కోట అభ్యర్థులకు క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం.

# టిడిపి బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి

- పార్టీకి కార్యకర్తలే అసలైన బలం ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేయాలి
- బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

**గోరంట్ల:** గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) బలోపేతం చేసేందుకు కమీటీల నిర్మాణం అత్యవసరమని మంత్రి సవిత అన్నారు. గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ,నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కుటుంబ సాధికార సారధుల నియామకం ఎంత ముఖ్యమో వివరించారు.

ఏప్రిల్ 15వ తేదీ లోపు కుటుంబ సాధికార సారధుల నియామకం పూర్తి చేయాలని అని తెలిపారు. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి మండల స్థాయికి వ్యూహాత్మకంగా కార్యాచరణ రూపొందించాలని సవితమ్మ అన్నారు ."పార్టీకి కార్యకర్తలే అసలైన బలం. స్థానికంగా టిడిపి మరింత బలోపేతం కావాలంటే, ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలి. ప్రతి గ్రామంలోనూ, ప్రతి బూత్ స్థాయిలోనూ టిడిపి శ్రేణులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు.

"కుటుంబ సాధికార సారధుల నియామకం ద్వారా గ్రామ స్థాయిలో మరింత బలమైన నేతలను సమకూర్చుకోవాలన్నారు. ప్రభుత్వ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనపై ఉందని, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను



అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అరెస్ట్



**గుంటూరు:** వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అరెస్ట్ అయ్యారు. గుంటూరు చుట్టుగుంట దగ్గర ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన చేబ్రోల్ కిరణ్ కుమార్ పై దాడికి యత్నించడంతో పోలీసులు అరెస్టు చేశారు. విధులను అడ్డుకున్నారని మాధవ్ను అదుపులోకి తీసుకున్నట్లు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 11, ఏప్రిల్ 2025 ||

## సాధికార సారథులను నియమించండి

● ఎమ్మెల్యే ఆనందబాబు

**భట్టిప్రోలు, మహానాడు:** భట్టిప్రోలు గ్రామంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు, వంగ సాంబి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు అధికంగా చేసినందుకు



మిమ్మల్ని ఆనందిస్తున్నారు. అలాగే పార్టీ ఆదేశాల మేరకు ప్రతి 60 మంది ఓటర్లకు కుటుంబ సాధికార సారథులను నియమించుకోవాలి. రాబోయే రోజుల్లో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి, అన్ని కమిటీలను నియమించుకోవాలి.

ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, బూత్, యూనిట్,క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







### శ్రీకాకుళం కలెక్టరేట్‌లో పనులు చేయించుకుని

## డబ్బులు ఎగ్గొట్టిన జేపీఆర్ కంపెనీ!

- **వివిధ సమస్యలపై టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చిన అర్జీదారులు**
- **అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన టీజీ భరత్, కుడిపూడి సత్తిబాబు**

**మంగళగిరి, మహానాడు:** భూ సమస్యలతో పాటు వివిధ సమస్యలపై గ్రీవెన్స్‌కు తరలివచ్చిన అర్జీ దారుల నుండి గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి



సత్తిబాబులు వినతులు స్వీకరించారు. సంబంధిత అధికార్లకు ఫోన్లు చేసి సమస్యలను తెలియజేసి పరిష్కరించాలని సూచించారు.

- గుంటూరుకు చెందిన మహమ్మద్ సుభాని గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. లాలాపేట చిన్నబజారు ఏరియాలో ఉన్న తన స్థలాన్ని, అందులో ఉన్న రేకుల షెడ్ ను గుడివాడ వెంకట అప్పాజీరావు, అతని గూండాలు ఆక్రమించి తనను చంపుతామని బెదిరిస్తున్నారని.. దయ చేసి తనకు న్యాయం చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు.
- అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నగిరిపాడు గ్రామంలో 1980 లో ప్రభుత్వం తమకు భూమి మంజూరు చేసిందని.. తన తండ్రి ఆ భూమిలో వ్యవసాయం చేస్తూ కాలం చేశాడని.. అనంతరం కొంతకాలం ఆ భూమి బీడుగా ఉండటంతో వైసీపీ నాయకులు దాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తూ.. అది తమ పేరుమీద ఆన్ లైన్ కాకుండా అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశాడు.



- శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం దారపు వానిపేట గ్రామానికి చెందిన డి. సన్యాసిరావు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. శ్రీకాకుళం కలెక్టరేట్ ఆఫీసులోని భవన నిర్మాణ పనులను తమ చేత చేయించుకొని జేపీఆర్ కన్నక్షన్ కంపెనీ వారు తమకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారని.. దయ చేసి తనకు రావాల్సిన బకాయిలు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నాడు.
- ప్రకాశం జిల్లా పెద్దదొర్నాల మండలం పెద్దబొమ్మలాపురం గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి వెంకటేష్ రెడ్డి గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత టీడీపీ ప్రభుత్వంలో తాము గ్రామంలో సీసీ రోడ్ల పనులు చేశామని, ఆ బిల్లులు రూ. 50 లక్షలు ఇప్పటికి రాలేదని.. బయట వడ్డీలకు తెచ్చి పనులు చేశామని.. దయ చేసి తమకు రావాల్సిన బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి వాపోయాడు.



- అనంతపురం జిల్లా కంబదూరు మండలం వై.సీ పల్లి గ్రామానికి చెందిన రైతులు విజ్ఞప్తి చేస్తూ... గత ప్రభుత్వంలో తమ గ్రామంలో జరిగిన రీ సర్వే తప్పుల తడకగా ఉండటం వలన డ్రిప్ పరికరాల కోసంఆన్‌లైన్‌లో నమోదుకు ఆటంకం కలుగుతోందని, ఈ సమస్యను త్వరగా పరిష్కరించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల అదుపులో ఐటీడీపీ కార్యకర్త కిరణ్!

**విజయవాడ, మహానాడు:** వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనుచిత వ్యాఖ్యలపై అరండల్ పేట పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలుస్తోంది. కిరణ్ ను అదుపులోకి



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భార్య భారతి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌ను అరెస్ట్ చేసిన మంగళగిరి రూరల్ పోలీసులు

తీసుకొని నల్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలించి, అనుచిత వ్యాఖ్యలు చేయడానికి గల కారణాలను పోలీసులు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

### పార్టీ నుంచి కిరణ్ సస్పెన్షన్!

– సోషల్ మీడియా దుర్వినియోగదారులకు టీడీపీ హెచ్చరిక

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధిష్ఠానం తమ ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై తీవ్రంగా స్పందించింది. వైఎస్ భారతిపై ఆయన చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన అధిష్ఠానం, కిరణ్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారిని ఎంతటివారైనా ఉపేక్షించబోమని టీడీపీ తేల్చి చెప్పింది. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరించిన కిరణ్‌పై కేవలం సస్పెన్షన్ మాత్రమే కాకుండా, ఆయనపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని టీడీపీ అధిష్ఠానం గుంటూరు పోలీసులను ఆదేశించింది.

పార్టీ ఆదేశాల మేరకు పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాను గౌరవప్రదమైన రీతిలో ఉపయోగి ంచాలనే పార్టీ సందేశాన్ని ఈ చర్య బలంగా చాటు తోందని వారు అభిప్రాయపడుతున్నారు.

### వైసీపీ ద్వంద్వ ప్రమాణాలు, టీడీపీ చర్య ఒక గుణపాఠం

ఇదిలావుండగా, గతంలో వైసీపీ శాసన సభ్యులు సభలో చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులైన మహిళలను అవమానకరంగా మాట్లాడినప్పుడు, సభలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఖండించకపోగా ఆనందించారు. అంతేకాకుండా, సజ్జల రామకృష్ణారెడ్డి కొడుకు ఆధ్వర్యంలో వైసీపీ సోషల్ మీడియా నిత్యం అసభ్యకరమైన పోస్టులతో రెచ్చిపోయింది.

పోసాని కృష్ణ మురళి, శ్రీరెడ్డి వంటి వారితో సైతం దిగజారుడు వ్యాఖ్యలు చేయించారు. వైఎస్ భారతి వ్యక్తిగత సహాయకుడు వర్రా రవీంద్ర రెడ్డి సైతం జగన్ సొంత కుటుంబ సభ్యులను, తల్లిని కూడా విడిచిపెట్టకుండా దారుణమైన పోస్టులు పెట్టారు. స్వయంగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, విజయసాయి రెడ్డి వంటి వారు చంద్రబాబును కించపరిచేలా షర్మిల పసుపు చీర కట్టుకుని వెళ్లారంటూ నీచంగా మాట్లాడారు.

ఇలాంటి పరిస్థితుల్లో, చేబ్రోలు కిరణ్ ఇప్పటికే తన వ్యాఖ్యలకు క్షమాపణ చెబుతూ వీడియో విడుదల చేసినప్పటికీ, టీడీపీ తీసుకున్న ఈ అరెస్టు నిర్ణయం కేవలం టీడీపీ కార్యకర్తలకే కాకుండా, అన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా వైసీపీ బూతు మీడియాకు ఒక స్పష్టమైన హెచ్చరికను పంపినట్టయింది. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో ఈ చర్య ద్వారా టీడీపీ గట్టిగా చాటి చెప్పింది. ఈ పరిణామం రానున్న రోజుల్లో రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నేత, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు గుంటూరులో సత్తెనపల్లి శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ స్వగృహంలో ఆయనను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధి, తదితర అంశాలపై చర్చించారు.





## మార్కాపురం అటవీ శాఖ రేంజ్ అధికారికి జైలు, జరిమానా!

**సూళ్లూరుపేట, మహానాడు:** లైంగిక వేధింపుల కేసులో మార్కాపురం అటవీ శాఖ రేంజ్ అధికారికి కోర్టు జైలు, జరిమానా విధించింది. గతంలో సూళ్లూరుపేట అటవీశాఖ మహిళా ఉద్యోగినిపై లైంగిక వేధింపుల కేసు నమోదు అయింది. ఆ కేసుకు సంబంధించి సూళ్లూరుపేట సివిల్ జడ్జ్ ఎస్.అనిల్ కుమార్ రేంజ్ అధికారి వరప్రసాద్ కు మూడు నెలలు జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. వరప్రసాద్ ప్రస్తుతం మార్కాపురం అటవీశాఖ రేంజ్ అధికారిగా ఉన్నారు.

## 11న అగిరిపల్లికి సీఎం చంద్రబాబు

● పర్యటన, సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పార్థసారథి

**అగిరిపల్లి, మహానాడు:** ముఖ్యమంత్రి రాకకోసం అగిరిపల్లి ప్రజలు ఎంతో సంతోషంతో ఎదురు చూస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లిలో ఈనెల 11వ తేదీన జరుగు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను స్థానిక మార్కెట్ యార్డ్‌లో ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి లతో కలిసి పరిశీలించిన అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడారు.

ముఖ్యమంత్రి ఈనెల 11వ తేదీ ఉదయం 10. 30 ని.లకు అగిరిపల్లి విచ్చేస్తారని, ముందుగా కులవృత్తుల వారిని వారి పనిస్థలంలో కలిసి వారి పరిస్థితులను పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి మేలు చేసే కార్యక్రమాలు వెల్లడిస్తారని చెప్పారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటారని, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

నూజివీడు నియోజకవర్గంలో మామిడి రైతుల సమస్యలు, రోడ్లు, రిజర్వాయర్ల నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించడం, లక్ష్మి వ్యాగ్రేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి, తదితర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు.

### బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ. 47 వేల కోట్లు కేటాయింపు

అణగారిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తోందని, ప్రస్తుత బడ్జెట్లో బీసీల సంక్షేమానికి 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయించిందని మంత్రి పార్థసారథి తెలిపారు. కేవలం సంక్షేమమే కాక అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తున్నామని, పేదలకు మంచి భవిష్యత్తు అందించేందుకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగించేలా, యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

### జన్మభూమి స్ఫూర్తితో పీ4

రాష్ట్రానికి చెందిన వారు విదేశాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, వారి జన్మించిన గ్రామంలో నిరుపేదల కుటుంబాలను దత్తత తీసుకుని, వారిని అభివృద్ధి దిశగా, వారి జీవితాలకు మార్గదర్శకులుగా చేసే కార్యక్రమమే పి4 అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో విదేశాలలోని భారతీయ సంపన్నులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. వారు దత్తత తీసుకునే కుటుంబంలోని పిల్లలు ఆర్థిక కారణాలతో విద్యను కొనసాగించలేకపోతే, వారిని విద్యను కొనసాగించేలా సహాయం చేస్తారన్నారు.

### ప్రతి పేదవాడికి సొంత ఇల్లు

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి పక్కా గృహాన్ని అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. గత ప్రభుత్వం పేదల గృహ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 2. 50 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ ను కేవలం 1. 80 లక్షల రూపాయలు మాత్రమే అందించిందన్నారు. కానీ తమ ప్రభుత్వం బీసీలు, ఎస్సీలఇళ్ల నిర్మాణానికి అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీ లకు 75 వేల రూపాయలు అందిస్తోందని పేర్కొన్నారు.










## ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండా

● హోంమంత్రి అనిత

**నక్కపల్లి, మహానాడు:** ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా హోంమంత్రి వంగలపూడి అనిత ప్రజాదర్బార్ నిర్వహించారు. అర్జీదారులను నేరుగా కలిసి, ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ, వారి గోడు వింటూ, వినతులు స్వీకరించారు. హోంశాఖకు సంబంధించిన సమస్యలపై అప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులను పరిష్కారం దిశగా ఆదేశించారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా వింటూ పరిష్కారం చేస్తానని హోంమంత్రి హామీ ఇచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల కోసం తన కార్యాలయం ద్వారాలు తెరిచే ఉంటాయని ఎప్పుడైనా కలిసి సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చని ఆమె ప్రజలకు వెల్లడించారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

సమస్యలో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తూ.. వారి కష్టాలు తీరుస్తానంటూ హోం మంత్రి వంగలపూడి అనిత భరోసానిచ్చారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం హోం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం హోంమంత్రి ప్రజదర్బార్ నిర్వహించారు. అనకాపల్లి జిల్లాలో వివిధ నియోజకవర్గాలు, పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాలు నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి హోంమంత్రి అనిత సమస్యలు తెలుసుకున్నారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 600కు పైగా అర్జీలు వచ్చాయన్నారు.



భూమి సమస్యలు, కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు, కుటుంబ కలహాల నేపథ్యంలో కేసులు తదితర అంశాలపై అధికంగా ఫిర్యాదులు వచ్చినట్టు పేర్కొన్నారు. పరిష్కారానికి అవకాశం ఉన్న కొన్ని అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు.

## నమ్మి ఓటేసిన ప్రజల సమస్యలు తీర్చడమే ధ్యేయం

◆ **కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి**

**కావలి:** నమ్మి ఓటేసి తనను ఎమ్మెల్యే చేసిన ప్రజల సమస్యలు తీర్చడమే ధ్యేయమని కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "సమస్య మీది పరిష్కారం నాది" అనే నినాదంతో "ఇంటింటికీ ఎమ్మెల్యే" అనే కార్యక్రమానికి గురువారం ఆయన శ్రీకారం చుట్టారు.



ఈ కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని 35 వ వార్డులో ఆయన పర్యటించారు. వార్డులోని ప్రతి వీధిలో పర్యటించిన ఆయన ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడు తీర్చగల సమస్యలను తక్షణమే పరిష్కరించారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీటికి ఇబ్బందులు పడుతున్న వార్డులోని ఒక ప్రాంతానికి రూ.23 లక్ష లతో మంచినీటిని అందిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగా చేపట్టవలసిన సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ డిఈ సాయి రాం, వివిధ శాఖల అధికారులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 11, ఏప్రిల్ 2025



## జగన్ తక్షణం పోలీస్ వ్యవస్థకు క్షమాపణ చెప్పాలి

- **బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి డిమాండ్**

**అమరావతి, మహానాడు:** ఏ రాజకీయ నాయకుల చొరవతోను, ఏదొక వ్యవస్థ చొరవతోను పోలీస్ లు అవ్వరు. ఎంతో కష్టతరమైన పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యాక వారు ఆ అర్హత సాధిస్తారు.. శాంతి భద్రతలని కాపాడే బాధ్యతని వారి భుజాన వేసుకునే నాలుగోవ సింహం గా పోలీస్ వ్యవస్థని ప్రతి ఒక్కరు గుర్తిస్తుంటారని ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు.

ఈ మేరకు ఆమె గురువారం మీడియాతో మాట్లాడారు. నాలుగోవ సింహంగా పేరుపొందిన పోలీస్ వ్యవస్థని ఉద్దేశించి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ఖండిస్తున్నాం.. వారి ప్రాణాలను పణంగా పెట్టి, శాంతి భద్రతలని కాపాడటంలో ప్రధాన పాత్ర పోషిస్తారన్న సంగతి మాజీ సీఎం గుర్తెరగాలి.

సత్యసాయి జిల్లా ఎస్పీ ఒక మహిళ అని కూడా చూడకుండా విచక్షణ కోల్పోయి జగన్ వ్యాఖ్యాణించటం సమంజసం కాదని పురందేశ్వరి దుమ్మెత్తిపోశారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే... అయిదు వేల మంది మహిళ పోలీస్ లు ఉన్నారనే విషయం జగన్ కి తెలుసా? ఈ వ్యాఖ్యలు కేవలం ఆ మహిళలనే కాదు ఆ వ్యవస్థలో పని చేసే ప్రతి ఒక్కరిని కించపరిచాయి... జగన్ మోహన్ రెడ్డి పోలీస్ వ్యవస్థకి క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

## మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం

- **బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లపై పోలీసులకు చెప్పండి**
- **మీ పేరు గోప్యంగా ఉంచుతారు**
- **ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, మహానాడు:** నగరంలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, మళ్ళీ ఎక్కడైనా బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ లు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. గురువారం 39వ వార్డులో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం ద్వారా బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ లను అణచివేశామని, మళ్ళీ వారి గురించి మహిళలు చెబుతున్నారని, పోలీసులకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటారని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

లింగం పేట, ఆదెమ్మ దిబ్బ వాంబే గృహాల ప్రాంతంలో మేజర్ డ్రైనేజీ పూర్తవుతోందని ఎమ్మెల్యే చెప్పారు. వర్షా కాలంలో ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. లింగంపేట వాంబే గృహాలకు తమ కుటుంబం చేసిన సేవలు ఎవరూ చేయలేదని, మేయరుగా తన తల్లి, ఎమ్మెల్సీగా తన తండ్రి ఆదిరెడ్డి అప్పారావు, ఎమ్మెల్యేగా తన సతీమణి ఆదిరెడ్డి భవాని, ఇప్పుడు ఎమ్మెల్యేగా తాను సేవలు, సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

## కేంద్ర, రాష్ట్ర పథకాలు అర్హులకు చేరుతున్నాయా? లేదా? పరిశీలించాలి

- **ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి**

**గుంటూరు, మహానాడు:** మేడికొండూరు మండలం పాలడుగు గ్రామంలో "గావ్ చలో" అభియాన్ (పల్లెకు పోదాం చలో) కార్యక్రమం గురువారం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విచ్చేశారు. మేడికొండూరు మండల మాజీ అధ్యక్షుడు ఆమతి



వెంకటరమణకు పలకరించారు. అనంతరం దేవాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం, ఎస్టీ కాలనీలో మహిళలతో సంభాషించి, స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయం పరిశీలించారు.

పోలింగ్ బూత్ కమిటీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి పోలింగ్ బూతు కమిటీ సమావేశంలో పాల్గొని రాబోయే రోజుల్లో ఏవిధమైన కార్యక్రమాలు చేయాలి.. బూత్‌లలో జరుగు




తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై నిరంతరం చర్చించాలని సూచించారు.

అర్హులకు ఆ పథకాలు ఏ మేరకు చేరుతున్నాయో పరిశీలించాలని కోరారు. రచ్చబండ సమావేశంలో పురందేశ్వరి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు



మాట్లాడుకోవడానికి పార్లమెంటును ఒక దేవాలయంలా కొలుస్తామని అలాగే స్థానిక ప్రజలు కూడా అనేక అంశాలతో ప్రజలందరూ కూర్చొని మాట్లాడుకోవడానికి చక్కని వేదికే రచ్చబండ కార్యక్రమం అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అనేకమైన పథకాలను రూపొందించిందని తెలిపారు. వాటిని రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు బాషా, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, మాజీ మండల అధ్యక్షుడు ఆమతి వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వైవీ సుబ్బారావు, జిల్లా ఇన్‌ఛార్జి రామకృష్ణారెడ్డి, బొడ్డు నరసింహారావు, పసుపులేటి సాయిరాం, మహా లక్ష్మయ్య, శివ పార్వతి యద్దనపూడి సురేష్, గుడిపూడి బాలు, చల్లా వెంకట్రావు, పార్టీ వ్యవస్థాపక దినోత్సవ కన్వీనర్స్ పాలపాటి రవికుమార్, చరకా కుమార్ గౌడ్, యడ్లపాటి స్వరూపరాణి, కొక్కెర శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



06
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 11, ఏప్రిల్ 2025

# స్థానిక ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటాలి

- మంత్రి సంధ్యారాణి పిలుపు

**సాలూరు, మహానాడు:** మెంటాడ మండలంలోని 31 పంచాయతీల ప్రజాప్రతినిధులు, టీడీపీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష చేయడంతో పాటు ప్రజల సమస్యలపై స్పందనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాలకు రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో 100కి 100% సీట్లు గెలవాలని మంత్రి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 4000 పైగా మెజారిటీ ఇచ్చిన మెంటాడ మండల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నాయకుడు, కార్యకర్త



బాధ్యతతో పనిచేసి ప్రజల సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే తక్షణమే వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.



# మా ఉత్తర్వులు అమలు చేయరా?

- జూన్ 5లోగా మా ఉత్తర్వులు ఏమలు చేయాల్సిందే
- శివశంకర్‌ను ఏపీకి కేటాయించండి
- లేకపోతే కోర్టుధిక్కరణ ఎదుర్కోవలసిందే
- కేంద్రానికి క్యాట్ తలంటు
- పల్నాడు మాజీ కలెక్టర్ లోతేటి విషయంలో కేంద్రంపై క్యాట్ ఆగ్రహం
- ఐఏఎస్ అధికారి శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలన్న ఆదేశాలు అమలు చేయకపోవడంపై నోటీసులు

**హైదరాబాద్:** ఐఏఎస్ అధికారి లోతేటి శివ శంకర్ ఏపీ ఇన్సైడ్ క్యాడర్ కేటాయించాలంటూ ఫిబ్రవరి 28న ఇచ్చిన ఆదేశాలను కేంద్రం అమలు చేయకపోవడంపై కేంద్ర పరిపాలనా ట్రైబ్యు నల్(క్యాట్) ఆగ్రహం వ్యక్తం చేసింది. జూన్ 5లోగా ఉత్తర్వులు అమలు చేయాలని లేని పక్షంలో కోర్టు ధిక్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

ఏపీకి కేటాయించాలంటూ ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై శివశంకర్ క్యాట్లో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై క్యాట్ జ్యుడిషియల్ సభ్యురాలు డాక్టర్ లతా బస్వరాజ్ పట్నే, పరిపాలనా సభ్యురాలు వరుణ్ సింధు కుల్ కౌముదిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

క్యాట్ ఆదేశాల అమలుకు 12 వారాల గడువు కావాలని కేంద్రం తరపు న్యాయవాది గడువు కోరగా క్యాట్ నిరాకరించింది. జూన్ 5లోగా ఉత్తర్వులను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేసింది.

# జైన సోదరులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు




**అమరావతి, మహానాడు:** ప్రపంచంలోని సమస్త ప్రాణుల పట్ల కరుణ చూపాలని భగవాన్ మహావీర్ బోధించారు. శాంతి, సహనం, సమ్యక్ జ్ఞానం అనే విలువలు మానవాళికి బోధించిన మహావీరుని జీవిత సందేశం అందరికీ ఆదర్శమని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. భగవాన్ మహావీర్ జయంతి సందర్భంగా గురువారం ఒక ప్రకటనలో జైన సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.



రంగారెడ్డి జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మొదటిగా స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న కొనుగోలుదారునికి డాక్యుమెంట్ అందజేస్తున్న స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ డిఐజి రంగారెడ్డి, ట్వింకిల్ జాన్, జిల్లా రిజిస్ట్రార్ సంతోష్ రెడ్డి తదితరులు



సత్తెనపల్లి పట్టణం 21వ వార్డులో అన్నదాన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ.



వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మహావీర్ జయంతి (మహావీర్ జన్మకల్యాణక్) సందర్భంగా భగవాన్ మహావీర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్‌వి సతీష్ కుమార్ రెడ్డి, జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మనోజ్ కొఠారి, జైన్ సమాజ్ మాజీ అధ్యక్షుడు సుక్రాజీ ఫౌలాముతా, జైన్ సమాజ్ సెక్రటరీ పన్నాలాల్ జీ, జైన్ సమాజ్ కమిటీ మెంబర్ విక్రమ్ బండారి, జైన్ సమాజ్ మాజీ ఉపాధ్యక్షుడు మోహన్‌లాల్ కొఠారి.

# తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై కేసు నమోదు

- వైసీపీకి మరో దిమ్మతిరిగే షాక్!
- కీలక నేతపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు
- హెలిప్యాడ్ వద్ద ఘటనకు ప్రధాన కారణం ప్రకాష్ రెడ్డే
- డీఎస్పీ నివేదికతో కలకలం!

**రాప్తాడు:** మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై రామగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. వైసీపీ కార్యకర్తల తోపులాటలో గాయపడిన కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాష్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. హెలీప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడ్లు సరిగా లేవని ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని పోలీసులు తెలిపారు.

హెలీప్యాడ్ నిర్వహణ సరిగా లేదని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి డీఎస్పీ స్వయంగా చెప్పారు. అయితే హెలీప్యాడ్ దగ్గరకు కార్యకర్తలు అందరూ వెళ్లాల్సిందేనని తోపుదుర్తి పట్టుకున్నారు. డీఎస్పీతో హెలీప్యాడ్ వద్ద ప్రకాష్ రెడ్డి వాగ్వాదానికి దిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రకాష్ రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టడంతోనే జగన్ హెలికాప్టర్‌లో బారికెడ్లు తోసుకొని కార్యకర్తలు లోపలికి వచ్చినట్లు గుర్తించారు. ఆ సమయంలో కార్యకర్తలకు పోలీసులకు మధ్య తోపులాట జరుగగా.. ఇందులో కానిస్టేబుల్ నరేంద్ర కుమార్‌కు గాయాలయ్యాయి.

కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభాకర్ రెడ్డిపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. హెలీప్యాడ్ దగ్గర బారికేడ్లు సరిగ్గా ఏర్పాటు చేయలేదని, నిర్వహణ సరిగా లేదని పలుమార్లు పోలీసులు చెప్పినా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పట్టించుకోని కార్యకర్తలందరూ హెలికాప్టర్ దగ్గరికి దూసుకొచ్చారని పోలీసులు తెలిపారు.

హెలిప్యాడ్ నిర్వహణ సరిగా లేకపోవడం, కార్యకర్తలను రెచ్చగొట్టి హెలిపాడ్ దగ్గరకు తీసుకెళ్లడం, పోలీసులతో వాగ్వాదానికి దిగిన కారణంగా పోలీసులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై కేసు నమోదు అయ్యింది.

కాగా.. రెండు రోజుల క్రితం రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన రెండు జగన్.. ఇటీవల హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అయితే జగన్ పర్యటన సందర్భంగా కుంటిమద్ది వద్ద హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. ఆ సమయంలో వందలాది మంది కార్యకర్తలు దూసుకురావడంతో తోపులాట చోటు చేసుకుంది.

అయితే హెలీప్యాడ్ వద్ద జరిగిన తోపులాట మొత్తానికి కారకుడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కోరిక తోపులాటలో గాయపడిన కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాష్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

హెలీప్యాడ్ నిర్వాహణ సరిగా లేదని డీఎస్పీ.. ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చిన పోలీసులు. వైసీపీ



కార్యకర్తలను రెచ్చగొట్టేలా మాట్లాడి ఒకేసారి వందలమంది హెలీప్యాడ్ వద్దకు వెళ్లేందుకు ప్రకాష్ రెడ్డి కారణమయ్యారని ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. నమోదు చేశారు. ప్రకాష్ రెడ్డి వల్లే కుంటిమద్ది వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు వందల మంది కార్యకర్తలు దూసుకొచ్చారు.

పాపిరెడ్డిగ్రామంలో కార్యకర్తలను పంపించాలని, హెలీప్యాడ్ వద్ద కొందరు మాత్రమే ఉండాలని పోలీసులు చెప్పారు.. ప్రకాష్ రెడ్డి లెక్కచేయలేదు. అంతే కాకుండా పోలీసులపైకి కార్యకర్తలను ఉసిగొల్పారని, అందవల్లే పోలీసులను తోసుకొని మరీ కార్యకర్తలు హెలీప్యాడ్ వద్దకు వెళ్లారని పోలీసులు చెబుతున్నారు. హెలిప్యాడ్ వద్ద ఘటనకు ప్రధాన కారణం ప్రకాష్ రెడ్డే అంటూ రామగిరి పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# రైతుకు ఒక న్యాయం? సీఎంకు ఒక న్యాయమా?

- చెట్లు నరకడానికి ఫారెస్టు అనుమతి ఉందా?
- వాల్టా చట్టం అనుమతి ఉందా?
- అప్పు ఇప్పించిన వ్యక్తికి 169 కోట్ల 84 లక్షల బ్రోకర్ ఫీజు
- అప్పు ఇప్పించేటందుకు బ్రోకర్లు పెట్టుకోవాల్సిందే
- మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్:** కంచె గచ్చిబౌలి భూముల్లో రేవంత్ సర్కారు జరుపుతున్న పర్యావరణ విధ్వంసం, ఉల్లంఘనలు, హెచ్ సీ యూ విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ వేత్తలు లేవనెత్తుతున్న అంశాలు, వాస్తవాలతో కూడిన నివేదికను హోటల్ తాజ్ కృష్ణలో సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి మాజీ మంత్రి హరీశ్ రావు నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రతినిధి బృందం అందచేసింది.

ఈ సందర్భంగా హరీష్ మీడియాతో ఏమన్నారంటే.. కంచ గచ్చిబౌలి భూముల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియమ నిబంధనలు ఉల్లగించింది. పండుగ రోజులుల, సెలవు దినాల్లో పర్యావరణ విధ్వంసం చేసింది. అన్ని వివరాలతో సెంట్రల్ కమిటికి నివేదించాం. అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహరించింది.

11 పేజీలతో రిప్రెంజంటేషన్ ఇచ్చాం. దాదాపు 200 పేజీల డాక్యుమెంట్స్ ఇచ్చాం కమిటీ మమ్మల్ని ప్రశ్నలు వేశారు, అన్నిటికి సమాధానాలు చెప్పాం. పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టు, యాప చెట్టు కొట్టుకుంటే పోలీసులు, ఎమ్మార్వో వెళ్లి లక్షల పెనాల్టీ వేస్తారు. వేల సంఖ్యలో చెట్లు నరుకుతుంటే ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు. రైతుకు ఒక న్యాయం, సీఎం కు ఒక న్యాయమా? రైతుకైనా, పేద వాడికైనా ముఖ్యమంత్రికి అయినా న్యాయం సమానంగా ఉండాలి. ఎవరికైనా ఇల్లు కట్టాలంటే వాల్టా చట్టం ప్రకారం, గ్రామీణంలో రూ.50, పట్టణంలో రూ.100 చలాన కట్టి దరఖాస్తు చేయాలి. ఆ తర్వాత కమిటీ చెప్పిన ప్రకారం, రూ. 450 డిపాజిట్ చేయాలి. ఒకటి బదులు రెండు చెట్లు పెట్టాలని నిబంధన ఉంటుంది. అలా అనుమతి పొందిన తర్వాత చెట్టు కొట్టాలి.

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఏం జరిగింది? ఒక్క దరఖాస్తు కూడా పెట్టలేదు అటవీశాఖకు. నిజానికి అటవీ భూమిలో కాదు, సొంత భూమిలో చెట్టు కొట్టినా అనుమతి పొందాలి. కంచె చేను మేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం బుల్డోజ్ చేస్తున్నది. వేలాది చెట్లను నరుకుతున్నది. చెట్లు కొట్టడానికి పోలీసు స్టేషన్లలో టిజిఐఐసి దరఖాస్తు చేసింది.

పోలీసులు న్యాయబద్ధమైన పనా కాదా అని ఆలోచన చేయాలి కదా?

టీజీఐఐసీ దరఖాస్తే నేరపూరితమైంది. చెట్లు నరకడానికి ఫారెస్టు అనుమతి ఉందా? వాల్టా చట్టం అనుమతి ఉందా అని అడిగి పోలీసులు అనుమతి ఇవ్వాలి. పోలీసు రక్షణలో రాత్రింబవల్లు 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోసారు. మూడు జింకలు చనిపోయిన పరిస్థితి. ఆవాసాలు కోల్పోయి జంతువులు ఇండ్లకు వస్తున్నాయి.

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ జింకను చంపితే జైలులో పెట్టారు. మూడు జింకలు చంపితే రేవంత్ రెడ్డిపై ఏం చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వంపై ఏం చర్యలు తీసుకోవాలి? 7 సంవత్సరాలు శిక్ష వేయాలని చట్టం ఉంది. మూడు జింకలు చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత కాదా?

గ్రామాల్లో కాదు, హైదరాబాద్ నడిబొడ్డున 400 ఎకరాల్లో

22.10.2024 నాడు ఈ భూమిని తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పు తీసుకున్నది ప్రభుత్వం అప్పు ఇప్పించిన వ్యక్తికి 169 కోట్ల 84 లక్షల బ్రోకర్ ఫీజు కట్టింది ఈ ప్రభుత్వం. రేవంత్ రెడ్డి ఘనకార్యం నిర్వాకం ఏమిటంటే అప్పు ఇప్పించేటందుకు బ్రోకర్లు పెట్టుకోవాల్సిందే. సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చిన తర్వాత కూడా ఇది



పర్యావరణ విధ్వంసం జరిగితే, ఇక్కడే ఉన్న పీపీబీ. అటవీ శాఖ, రెవెన్యూ శాఖలు ఏం చేస్తున్నాయి. నిద్రపోతున్నారా?

పేదలు చెట్టు కొడితే కేసులు పెట్టిన వారు, వేలాది చెట్లు ఊచకొత కోస్తే నిద్ర పోతున్నారా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పీసీసీఎఫ్ కి రెండో ఏప్రిల్ నాడు లెటర్ రాశారు. అనుమతి లేకుండా చెట్లు కడుతున్నారనిఫిర్యాదు చేసిన తర్వాత కూడా స్పందించరా? యూనివర్సిటీ విద్యార్థులు ధర్నా చేస్తే కనిపించడం లేదా? అటవీ శాఖ నేరపూరిత నిర్లక్ష్యం వేల సంఖ్యలో చెట్లు కుప్ప కూలాయి, జింకలు మృత్యువాత పడ్డాయి.

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో అనేక రకాల ఉల్లంఘనలు జరిగాయి. 2002 వాల్టా యాక్టు ప్రకారం, ఎవరైనా చెట్టు కొట్టాలంటే అనుమతి తీసుకోవాలి. 2017 జీవో నెంబర్ 23 ప్రకారం, చెట్టు కొట్లాలంటే ఆన్ లైన్ దరఖాస్తు చేయాలి, అటవీ శాఖ అనుమతి తీసుకోవాలి. సుప్రీంకోర్టు ఆర్డర్ 2025 మార్చి 4 ఫారెస్టు భూమి అని రాయాల్సిన అవసరం లేదు

ఫారెస్టు నేచర్ కలిగిన భూముల వివరాలు సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాలను కోరింది. ఆ కమిటీ ఒకవైపు పని చేస్తున్నది. వీళ్లు ఆ భూములను గుర్తించి తెగనమ్మే ప్రయత్నం చేస్తున్నారు. అశోక్ కుమార్ శర్మ ఐఎఫ్ఎస్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పు ఉల్లంఘన జరిగింది. ఫారెస్టు నిర్వచనం, అటవీ భూమే కాదు, పట్టా అయినా పది హెక్టార్ల కంటే 0.4డెన్సిటీ ఆఫ్ చెట్లు 1980 గోదావర్మన్ తీర్పులను ఉల్లఘించిం. 1967 రాష్ట్ర ఫారెస్ట్ యాక్ట్ ఉల్లంఘన

కంచ గచ్చిబౌలి భూముల్లో 2011లో లక్షల మొక్కలు పెట్టారు, మన్మోహన్ కూడా మొక్కలు నాటారు. హైడ్రా విషయంలో శని ఆదివారాల్లో కూల్చొదన్ని హైకోర్టు కూడా చెప్పింది. దాన్ని కూడా ఉల్లంఘించింది రాష్ట్ర ప్రభుత్వం. ఉగాది రంజాన్ ఆదివారం సెలవులు చూసుకొని ఉల్లంఘనలు. వణ్యప్రాణులను రక్షించాల్సింది పోయి భక్షిస్తున్నది ప్రభుత్వం. ఇవన్నీ కమిటికి ఆధారాలతో సహా వివరించాం.

టీజీ ఐఐసీకి చెందినవే అని బోర్డులు పెట్టారు. సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులను ఉల్లంఘించడమే అవుతుంది.

### సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు అంటే కూడా భయం లేకుండా పోతున్నది.

బీఆర్ఎస్ హయాంలో కొత్త సెక్రటేరియెట్ ను కట్టాలని నిర్ణయం తీసుకుంటే, పదో ఇరవయ్యో చెట్లను నరుకుతున్నారని గ్రీన్ ట్రిబ్యునల్లో ఫిర్యాదు చేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టులో కూడా కేసు వేశారు. ఇవాళ మీరేం చేస్తున్నారు రేవంత్ రెడ్డి గారూ? వందల ఎకరాల్లో లక్షల కొద్దీ చెట్లు కొడుతున్న సీఎం పై, సీఎస్ పై, పోలీసు అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలి.

సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రశ్నించిన పాపానికి వారిని జైళ్లో పెట్టారు. పది రోజులుగా వాళ్లు జైల్లో ఉన్నారు. దీనికి బాధ్యత హోం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిదే. వాళ్లను విడుదల చేయమని ఉప ముఖ్యమంత్రి చెబుతారు ఎందుకో మరి? ప్రభుత్వం చేయాల్సిన పనిని విద్యార్థులు చేస్తే అరెస్టు చేసి, జైల్లో పెడతారా?

ప్రభుత్వం అన్ని చట్టాలనూ ఉల్లంఘిస్తున్నది. ఈ విషయాలన్నింటినీ మేం కమిటీకి నివేదించాం. డీజీపీ గారూ... సీఎంపై ఏ పోస్టు పెట్టినా వారిని జైల్లో పెడుతున్నారే... మరి ఇవాళ వేలాది చెట్లు నరికినా, జింకలను చంపినా ఎందుకు కనిపించడం లేదు? జీవ విధ్వంసం మీ కళ్లకు కనిపంచడం లేదా... ఎందుకు కేసులు పెట్టరు? నేరం చేస్తుంటే చూస్తూ ఊరుకున్న ప్రతివారూ నేరస్తులే. అందరూ కలిసే నేరం చేశారు.

ఆ భూములు హెచ్‌సీయూకే చెందాలని మేం కమిటీకి విన్నవించడం జరిగింది. మేం కొట్టిన వాటిలో కేవలం సుబాబుల్ చెట్లు మాత్రమే ఉన్నయని అటవీ అధికారులు చెబుతున్నారు. సుబాబులే కాదు.. సుగంధ పరిమళాలిచ్చే సుబాబుల్ చెట్లున్నాయి. అనేక ఔషధ మొక్కలున్నాయి. ఈ భూముల్లో చెరువు కూడా ఉన్నది. HCU భూముల్లో చెట్ల నరికివేతతో ఏడు చట్టాలను సీఎం రేవంత్ దుర్వినియోగం చేశారు.

# ప్రజాకోణంలో సంస్కరణలు

- 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమల్లోకి స్లాట్ బుకింగ్
- స్లాట్ బుకింగ్‌కు అనూహ్య స్పందన
- మొదటి రోజు 626 రిజిస్ట్రేషన్లు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,మహానాడు:** ప్రజలకు సులువుగా న్యాయమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం నుండి స్లాట్ బుకింగ్ విధానం అమలు లోకి వచ్చిందని ఇక్కడ వచ్చే ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తామన్నారు. రెవెన్యూ విభాగంలో ఏ సంస్కరణ చేపట్టినా, ఏవిధానపరమైన నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలోనే ఉండాలని అధికారులకు సూచించారు. తొలిరోజు స్లాట్ బుకింగ్ అమలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌పై ప్రజలలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం తొలిరోజు గురువారం నాడు 626 మంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చొనే



పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని దళారులు ప్రమేయం కూడా ఉండబోదన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ registration.telangana.gov.in స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు.

స్లాట్ బుకింగ్ ద్వారా అపాయిమెంట్ తేదీ, సమయాన్ని కూడా ముందే తెలుసుకోవచ్చునన్నారు. నిర్దేశిత తేదీ, సమయంలో ఎటువంటి హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ పని పూర్తి చేసుకోవచ్చు అన్నారు. కొనుగోలుదారులు, అమ్మకం దారులు, సాక్షులు తగిన సమయంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరుకోవడానికి వీలు కలగనుంది. పారదర్శకతతో మధ్యవర్తుల ప్రభావానికి తెరపడనుందన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 11, ఏప్రిల్ 2025 ||

# అంతర్జాతీయ స్థాయిలోనూ అత్యుత్తమంగా రాణించాలి

- **ఫెన్సింగ్ క్రీడాకారిణికి శాప్ ఛైర్మన్ అభినందన**

**విజయవాడ, మహానాడు:** అంతర్జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో సైతం అత్యుత్తమంగా రాణించి రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచాలని భీమవరానికి చెందిన ఫెన్సింగ్ క్రీడాకారిణి మంతెన ధృతి సమీక్షను శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు సూచించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్‌ను గురు వారం ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. కటక్‌లోని జేఎన్ ఇండోర్ స్టేడియంలో మార్చి 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ జరిగిన 26వ జాతీయ సబ్ జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఫాయిల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్టు క్రీడాకారిణి వివరించారు.

ఈ సందర్భంగా క్రీడాకారిణిని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ ప్రభుత్వం



పరంగా శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని, భవిష్యత్తులో అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ఏపీ సత్తా చాటాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ కోచ్ జీఎస్‌వీ కృష్ణమోహన్, భీమవరం ఫెన్సింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జనం రుణం తీర్చుకునే పనిలో చంద్రబాబు!

**(గ్రంధి సత్తి బాబు)**

మెయిన్ న్యూస్ "అమరావతి టు హైదరాబాద్.. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేకు కేంద్రం పచ్చజెండా" ఎంతో మంచి విషయం అనుకోండి. తెలుగు రాష్ట్రాల రాజధాని నగరాలతో పాటు... బయటి రాష్ట్రాలతో కూడా అమరావతి అనుసంధానం అవుతుంది ఈ ప్రాజెక్టు ద్వారా!

గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణానికి ఆమోదం తెలపడంతో పాటు... దీనికి సంబంధించిన డీపీఆర్ రూపకల్పనకు వెంటనే చర్యలు ప్రారంభించాలని ఆయా శాఖలకు కేంద్రం ఆదేశాలు కూడా జారీ చేయడం చాలా మంచి పరిణామం.

పైన మొదటి పాయింట్ లో 'మంచి విషయం అనుకోండి' అని ఎందుకు అన్నాను అంటే...


ఈ ప్రాజెక్టుతో పాటు రాష్ట్రానికి సంబంధించి ఇంకా ఎన్నో కీలక అనుమతులు & ఆదేశాలు, సూచనలు కూడా కేంద్రం జారీ చేసింది.

వాటిలో ముఖ్యమైనవి :

విభజన హామీలో ఇప్పటికే మనకు కేటాయించిన బీపీసీఎల్ రిఫైనరీతో పాటు... మరో రిఫైనరీ ఏర్పాటుకు పరిశీలించాల్సిందిగా పెట్రోలియం శాఖకు ఆదేశాలు జారీ చేయడం.

విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు కారిడార్ల ఏర్పాటును పరిశీలించాల్సిందిగా రైల్వే శాఖకు సూచించడం.

విశాఖ రైల్వే జోన్ పనులు వేగవంతం చేయాలని సూచించడంతో పాటు... వెనుకబడిన రాష్ట్రాలకు కేటాయించాల్సిన నిధుల విడుదలకు సంబంధించిన చర్యలు చేపట్టాల్సిందిగా ఆర్థిక



శాఖను ఆదేశించింది.

అలాగే దుగరాజపట్నం పోర్టు, శ్రీకాకుళం నుంచి చెన్నై ఆరు లేన్ల రహదారి పనులు పై దృష్టి సారించాల్సిందిగా ఆయా శాఖలను కేంద్ర హోంశాఖ ఆదేశించడం జరిగింది.

164 సీట్లతో ప్రజలు కట్టబెట్టిన విజయానికి... అనుక్షణం



రుణం తీర్చుకునే ప్రయత్నంలో & కార్య సాధనలో ఉన్నారు. ఒక్క మూడేళ్ళలో రాష్ట్రమంతటా ఎన్నో అద్భుత దృశ్యాలు ఆవిష్కృతమవుతాయి. దార్శనికుడు పరిపాలనలో ఇది సత్యం.

# పెట్టుబడులతో ఏపీకి రండి.. భరోసా కల్పించే బాధ్యత మాది!

- **ముంబయి వర్క్ షాప్‌లో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పర్యాటక విధానం 2024-29తో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని ఇన్వెస్టర్లతో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తొలి రోజు 30 కంపెనీలతో భేటీ అయిన మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట బృందం రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్‌లో ఈ నెల 8-10 వరకు జరిగిన దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ లో పాల్గొంది. 15 జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత హోటల్స్ గ్రూప్స్, ట్రావెల్స్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

ప్రధానంగా ఆస్కాట్, అకార్ హోటల్స్, వెల్ నెస్ రిసార్ట్స్ లో పేర్గాంచిన బెల్జియం కంపెనీ కొర్నెండాంక్, గ్రీన్ పార్క్ హోటల్స్, ఫెర్న్ హోటల్స్, యూఎస్ఏకి చెందిన వైల్డ్ ఫ్లవర్ హోటల్స్,బ్రిగేడ్ హోటల్స్, వెల్ నెస్ బ్రాండ్ అయిన ఎలెనా తదితర హోటల్స్ గ్రూప్స్ ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ నేపథ్యంలో సింగపూర్ కు చెందిన ఆస్కాట్ గ్రూప్ తమ సిటాడైన్స్ హోటళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టైర్ 2,3 నగరాల్లో నెలకొల్పేందుకు ఆసక్తిని కనబరిచారు. అకార్ హోటల్స్ ప్రతినిధులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాల్లో ఐబిస్ బ్రాండెడ్ హోటళ్లను ఏర్పాటు చేయాలని భావించింది. బ్రిగేడ్ హోటల్స్ యాజమాన్యం విశాఖపట్నం, తిరుపతి, హార్స్ లీ హిల్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తం చేసింది.

మొత్తంగా రెండు రోజుల ముంబయి పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్ బృందం దాదాపు 45 ప్రఖ్యాత సంస్థలతో



సమావేశమైంది. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో పర్యాటకాభివృద్ధి చేయాలని సంకల్పించామని ఈ క్రమంలో రాష్ట్ర పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. పెట్టుబడిదారులకు మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రముఖ గమ్యస్థానాలు, పెట్టుబడుల కోసం ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్న ప్రదేశాలు, అందుబాటులో ఉన్న కనెక్టివిటీ, ప్రోత్సాహకాలు, సింగిల్ విండో క్లియరెన్స్, రాష్ట్ర పర్యాటక ప్రత్యేకతలు తదితరాల అంశాలను స్పష్టంగా వివరించారు.

ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ ఇంకా ఏమన్నారంటే....

వైజాగ్, తిరుపతి, శ్రీశైలం పిచ్చుకలంక, అరకు, అమరావతి, కొత్తగా చేపట్టబోయే పర్యటక ప్రాంతాల్లో హోటల్స్, రిసార్ట్స్ నెలకొల్పాలని కోరారు. ప్రస్తుతం చేపట్టిన పర్యటక ప్రాజెక్టులకు సంబంధించిన నిర్వహణపై దృష్టిపెట్టాల్సిన అవసరాన్ని వ్యక్తపరిచారు. ప్రఖ్యాత బ్రాండ్లతో ఇన్వెస్టర్లను అనుసంధానించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. విశాఖపట్నం, తిరుపతిలో పర్యాటక ప్రాజెక్టులకు అవసరమైన భూమిని గుర్తించామన్నారు. గోల్ఫ్ రిసార్ట్‌ల కోసం బెంగుళూరు-అనంతపురం జాతీయ రహదారిపై భూమి అందుబాటులో ఉందన్నారు. ఇన్వెస్టర్లు సైట్ సందర్శన చేసేందుకు గూగుల్‌లో సంబంధిత సమాచారం పొందుపరచడమే గాక, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం ఉండేలా ఎస్టేట్ బృందాన్ని నియమించామని వెల్లడించారు.

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో విశాఖపట్నంలో 117 గదుల హోటల్ నిర్మాణం కోసం మైనర్ హోటల్స్, సన్‌రే రిసార్ట్‌ల మధ్య కీలక అవగాహన ఒప్పందం జరిగింది. ఇరు సంస్థలు సంతకాలు చేసుకున్నాయి. ఈ సంస్థలు రాష్ట్రంలో పర్యావరణ అనుకూల లగ్జరీ రిసార్ట్స్ ఏర్పాటు చేయనున్నాయి.

తొలిరోజు మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హమా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హోటల్స్, ది బీచ్ ఎహెచ్‌ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి తదితర జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయిన బృందం రెండో రోజు మరింత ఉత్సాహంతో ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమల ప్రతినిధులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిసి కీలక అంశాలపై చర్చించారు.



# వైద్య శిబిరం

**బొమ్మూరు, మహానాడు:** బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బొమ్మూరు అరుంధతి పేటలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు.

అనంతపు గోపి, యార్లగడ్డ సునీల్, పలివేల పండు, పైడిమల్ల వంశీ ఆధ్వర్యంలో కామిని భాస్కరరావు సారథ్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్, జీఎస్ఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమం జరిపింది. ముఖ్య అతిథులుగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్, రాజహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, టీడీపీ ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన దర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు తీర్చేలా మున్సిపాలిటీల్లో పన్నుల రాబడి ఉండాలి

- **పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగుపడాలి**
- **కమిషనర్లకు ఫీల్డ్ విజిట్ తప్పనిసరి**
- **అన్నా క్యాంటీన్ల నిర్వహణ సజావుగా ఉండేలా సమీక్షించాలి**
- **మున్సిపాలిటీల రాబడిని రూ. 500 కోట్లకు పెంచినందుకు సిబ్బందికి ధన్యవాదాలు**
- **పొంగూరు నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి**

**అమరావతి, మహానాడు:** పారిశుద్ధ్య నిర్వహణతోపాటు ప్రజల అవసరాలు తీర్చడంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కోరారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో గురువారం మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే ఖర్చుపెట్టే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో ట్యాక్స్ రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్లు పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్‌లతో పాటు మంచినీరు, స్ట్రీట్ లైట్ లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు.

గతేడాది కంటే ఈ సంవత్సరం పన్నుల వసూళ్లు రూ. 500 కోట్లు ఎక్కువగా వసూలు చేసినందుకు మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పన కు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా



బాధాకరమన్నారు. 200 రోజుల లోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాలిటీల్లో ఎస్టాబ్లిష్ మెంట్, మౌలిక వసతుల కల్పనలో ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో గత 2014-19 సంవత్సరాల్లో పన్నుల వసూళ్లలో మేము కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల రూ. 1,067 కోట్లు నెల్లూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకురాగలిగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు.

2014-19 సంవత్సరాల్లో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా నేనే పని చేశానని ఆ సమయంలో రూపాయి కూడా మున్సిపాలిటీల్లో పన్నులు పెంచలేదన్నారు. లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచామన్నారు, దానివల్ల 700 కోట్ల రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి లభించిందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో అప్పటిలో రూ. 1,500 కోట్ల వరకు ఎస్సీ, ఎస్టీ నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. నేను ఇప్పటికి కూడా నెల్లూరు మున్సిపల్ పన్నుల ఆదాయం ఎంత పెరిగింది, ఎంత వసూలు చేశారు అనేది కూడా సమీక్షిస్తానన్నారు. 50% స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా, మున్సిపల్ శాఖ ద్వారా 50% యంత్రాల కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్‌కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నేను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్ళినప్పుడు కూడా వాళ్లు సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్స్, వాటర్, లైట్స్ ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలిస్తానన్నారు. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను ఇక్కడ అమలు చేస్తామన్నారు. 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2 లోపు తొలగించాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశించారన్నారు. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు. అమృత్, ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు. వేసవి కాలంలో మహిళలు త్రాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అన్న క్యాంటీన్లో నిర్వహణపై కూడా రెగ్యులర్‌గా పరిశీలించేలా స్పెషల్ ఫోకస్ పెట్టాలని మంత్రి నారాయణ అన్నారు.

పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇది డిపార్ట్మెంట్ మీటింగ్ కాదని కార్యాచరణ ప్రకారం మనం సంవత్సరకాలంలో ఏం చేయబోతున్నామో నిర్దేశించుకుని తెలుసుకోవాలన్నారు. నగరాలలో 1.5 కోట్ల జనాభా ఉందని ఇది రాబోయే కాలంలో 2.5 కోట్లకు పెరుగుతుందని దాని ప్రకారం మన వసతులను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాపర్టీ టాక్స్ ఏడాదిలో 49 శాతానికి పెంచిన సిబ్బందికి అభినందనీయమన్నారు. దీన్ని 80 శాతం వరకు పెంచేలా కృషి చేయాలన్నారు. గతంలో సక్రమంగా నిధులను ఖర్చు చేయకపోవడం వల్ల ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు విడుదల కాలేదన్నారు. దేశంలో బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉన్నా వాటిని రాష్ట్రంలో అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలన్నారు.

పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో సీఎఫ్ఎంఎస్ కంట్రోల్ లేకుండా మన పరిధిలోనే వచ్చే రాబడిన మనమే ఖర్చు చేసుకునేలా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్, రోడ్లు, పార్కులు, స్ట్రీట్ లైట్స్ ప్రయారిటీ ప్రకారం మున్సిపల్ నిధులు ఖర్చు చేసేలా ప్రణాళికాబద్ధంగా చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు ఒక డ్రైవ్ చేపట్టి రూ. 500 కోట్లు అదనపు ఆదాయం వచ్చేలా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన ధ్యేయంగా పనిచేయాలన్నారు..

వర్క్ షాపులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్, మెప్మా ఎండీ తేజ్ భరత్, టిడ్కో ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ ఎంకేవీ శ్రీనివాసులు, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఈఎన్ సీ మరియన్న, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు ఈ వర్క్ షాపులో పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని నియోజక వర్గంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ చంద్రకు వినతిపత్రం అందజేశారు.



శ్రీ సీతారాముల కళ్యాణ మండపం ప్రారంభిస్తున్న రాష్ట్ర జిసిసి చైర్మన్.కిడారి శ్రావణ్ కుమార్



పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల యూనియన్ బ్యాంక్ నుండి గడ్డి కోలనీ వరకు గల సిసి రోడ్డును గురువారం ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి గారు కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు.



బంటుమిల్లి మండలం బంటుమిల్లి గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణము మరియు ఆధునికీకరణ చేయు పనులకు శంఖుస్థాపన కార్యక్రమంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్.



అనంతపురం జిల్లా కేంద్రంలో మడకశిర ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు MS రాజు నివాసం నందు ఎక్సైజ్ ,గనుల శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్రని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కలవడం జరిగింది.



తిరుపతి బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శించారు.



ఏపీపీఎస్సీ కార్యదర్శిగా గురువారం విజయవాడ ఏపీపీఎస్సీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.రాజాబాబు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
08
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 11, ఏప్రిల్ 2025 ‖



నక్కపల్లి మండలం చినదొడ్డుగల్లు గ్రామంలో టీడీపీ కార్యకర్త దొంగల శ్రీనును పరామర్శించిన హెూం మంత్రి అనిత





## మహిళల వ్యాపార అభివృద్ధికి 'కోవె' కృషి ప్రశంసనీయం

**- రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి**

**విజయవాడ, మహానాడు:**
మహిళా సాధికారతే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (కోవె ఏపీ) కార్యాచరణ రూపొందించడం, స్వర్ణాంధ్ర 2047 కు అనుగుణంగా ప్రతీ ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయడం, చేనేత మహిళా కార్మికులకు ఆరోగ్య పరీక్షల కొరకు హెల్త్ కార్డు మంజూరు దిశగా కోవె ఆలోచన చేయడం అభినంద నీయమని రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి అన్నారు. ఇక్కడి మినర్వా గ్రాండ్‌లో గురువారం కోవె ఆంధ్రప్రదేశ్ చాప్టర్ కొత్త కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి రేఖారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు.

మహిళల వ్యాపార అభివృద్ధికి కోవె చేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయమన్నారు. కోవె సంస్థ మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి అందిస్తున్న తోడ్పాటులో ప్రభుత్వ సహకారం కచ్చితంగా ఉంటుందని రేఖారాణి తెలిపారు. హెల్త్ కార్డ్స్ వంటి సదుపాయాలకు సహకారం అందిస్తామని చెప్పారు. కోవె సంస్థ ద్వారా భవిష్యత్తు లో చేనేత క్లస్టర్ల స్థాపన కు సహకరిస్తామని తెలిపారు. కోవే జాతీయ కార్యదర్శి అపర్ణ, జాతీయ సహాయ కార్యదర్శి రాధికా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా ఎంఎస్ఎంఇ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.సుదర్శన్ బాబు, డిప్యూటీ జనరల్ మేనేజర్, నాబార్డ్ మురారి మోహన్ బెహరా, ఏపీ ఛాంబర్ ప్రెసిడెంట్ పోట్లూరి భాస్కర రావు పాల్గొన్నారు . వీరందరూ భవిష్యత్తు లో కోవె తో కలిసి మహిళల వ్యాపార అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, వారి వ్యాపార అభివృద్ధికి తమవంతు తోడ్పాటు అందిస్తామని తెలిపారు.



తాడికొండ మండలం పొన్నేకల్లు గ్రామంలో ఈ నెల 14వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. అక్కడి ఏర్పాట్లను గురువారం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఏ.భార్గవ తేజ, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, తదితరులు పరిశీలించారు.



బెల్లంకొండలో ప్రజా దర్బార్‌ను గురువారం పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## బాబు గారూ.. ఫీడ్ రేట్లు ఎందుకు తగ్గడం లేదు?

మొదటి పేజీ తరువాయి..
తీసుకువచ్చారు. మీ సమావేశాలు, మీరు చేస్తున్న ప్రకటనలు ప్రచారం కోసం కాకుండా ఆక్వా రైతులకు నిజంగా మేలు చేసేలా ఉండాలి.

ఆక్వా రైతుల పెట్టుబడిలో రొయ్యలకు వేసే మేత ప్రధానమైనది. గతంలో ఈ ఫీడ్‌పై 15% సుంకం విధించినప్పుడు కంపెనీలన్నీ కిలోకు రూ.6.50లు చొప్పున పెంచారు. ఫీడ్ తయారు చేసే ముడిసరుకులపై ఇప్పుడు సుంకం 15% నుంచి 5%కి తగ్గింది.

అలాగే సోయాబీన్ రేటు కిలోకు గతంలో రూ.105లు ఉంటే ఇప్పుడు రూ.25లకు పడిపోయింది. మరి ముడిసరుకుల రేట్లు ఇలా పడిపోయినప్పుడు ఫీడ్ రేట్లు కూడా తగ్గాలి కదా? ఎందుకు తగ్గడంలేదు? ఈ దిశగా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

అమెరికాకు ఎగుమతయ్యే రొయ్యలన్నీకూడా 50 కౌంట్ లోపువే. అమెరికాకూడా మన దేశంపై విధించిన టారిఫ్‌లను 90 రోజులపాటు వాయిదా వేసిన నేపథ్యంలో, ఈ మేరకు ధరలు పెరగాలి కదా? ఎందుకు పెరగడంలేదు? టారిఫ్ సమస్యతో సంబంధం లేని యూరప్ దేశాలకు 100 కౌంట్ రొయ్యలు ఎగుమతి అవుతాయి. వీటి రేటుకూడా పెరగడంలేదు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.220ల రేటు కూడా రైతులకు రావడంలేదు. 100 కౌంట్ రొయ్యలకు రూ.270ల రేటు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

మా ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద ఎంపెవరింగ్ కమిటీ ఉండేది. ఈ కమిటీ ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ రైతులకు అండగా నిలిచేది. ఇలాంటి వ్యవస్థలను ఇప్పుడు అచేతనంగా మార్చేశారు. వెంటనే దీన్ని పునరుద్ధరిస్తూ రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి.

## రాష్ట్రంలో అల్లర్లకు జగన్ పన్నాగం!

- **ఆయన బెయిల్‌ని వెంటనే రద్దు చేయాలి**
- **నుడా చైర్మన్ కోటంరెడ్డి డిమాండ్**

**నెల్లూరు, మహానాడు:**
రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలనే ఉద్దేశంతోనే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మండిపడ్డారు.

జగన్మోహన్ రెడ్డి జనాల్లో తిరిగితే.. విద్వేషాలు రెచ్చగొట్టే ప్రమాద ముందని వెంటనే ఆయన బెయిల్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 16 నెలల జైలులో ఉండి.. 11 ఏళ్లుగా బెయిల్ మీద తిరుగుతున్నా జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్పించి, తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని జగన్ చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చావును అడ్డంపెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి.. రాప్తాడులో బలప్రదర్శన చేశారని విమర్శించారు. పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్ పై కేసు నమోదు చేసి, బెయిల్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బెయిల్‌పై బయట ఉన్న జగన్మోహన్ రెడ్డి తన బెదిరింపులతో సాక్షులను ఇండైరెక్ట్ గా బెదిరిస్తున్నట్టే ఉందన్నారు. హెలికాప్టర్ విండ్ షీల్డ్ విరిగిపోయింది అనేది డ్రామా అని.. ముందు అనుకున్న షెడ్యూల్ ప్రకారమే ఆయన రోడ్డు మార్గంలో బెంగళూరు వెళ్లారన్నారు. ప్రశాంతంగా ఉన్న రాయలసీమలో జగన్ మరోసారి ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపుతున్నాడని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో

మామిడాల మధు, పిట్టి సత్య నాగేశ్వర రావు, కువ్వారపు బాలాజీ, అంచూరి శ్రీనివాసులు నాయుడు, తంబి సుజన్ కుమార్, షేక్ జహీర్, కమతం ప్రశాంత్ కుమార్, గంగవరం నాని, కొకు మహేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొత్త విధానంతో నాణ్యమైన మద్యం సరఫరా

- **రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**పాలసముద్రం, మహానాడు:**
నూతన మద్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పెనుగొండ డివిజన్ పరిధిలోని గోరంట్ల మండలంలో గురువారం పాలసముద్రంలో నూతనంగా 1.25 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో గోడౌన్ -2ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 డిపోలు ఉన్నాయని, నేడు 1.25 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐఎంఎఫ్ఎల్ డిపో 30వ గోడౌన్‌ను సాంకేతికతను జోడించి అత్యంత ఆధునికంగా నిర్మించినట్టు తెలిపారు. రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా 3500 మద్యం దుకాణాల కేటాయింపు చేపట్టామని, గోదాం నుంచి వెళ్లే ప్రతి స్టాకు వాహనాన్నిట్రాక్ చేస్తున్నామన్నారు.

సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యాన్ని అరికట్టడం ద్వారా రాష్ట్రంలో30 నుండి 40 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను అమలు చేస్తున్నామన్నారు.

కూటమి అధికారంలోకి రాగానే ఎక్సైజ్ వ్యవస్థను ప్రక్షాళన చేశాం.. జగన్ పాలనలో కల్తీ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలు తీస్తే ప్రస్తుతం నాణ్యమైన బ్రాండ్లు అందు బాటులో ఉంచాం. గతంలో ఆల్కహాల్ మాత్రమే పరీక్షించారు. కానీ నేడు 13 రకాల పరీక్షలు చేసిన తరవాతే షాపులకు తరలిస్తున్నామని రవీంద్ర తెలిపారు. అన్ని బ్రాండ్స్ అందుబాటులో ఉండేలా కూటమి చర్యలు తీసుకుందన్నారు. ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో ప్రతి బాటిల్ ను ట్రాక్ చేస్తూ అవినీతికి తావు లేకుండా చేస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర రెవెన్యూ, ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిశాంత్ కుమార్, రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ అనసూయ దేవి, ఎక్సైజ్ డిసి నాగ మద్దయ్య, ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కామన్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు

మొదటి పేజీ తరువాయి..
సారించిన కూటమి ప్రభుత్వం నర్సింగ్ విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు పలు నిర్ణయాల్ని తీసుకుంది. నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో గురువారం నాడు మూడు గంటలకు పైగా పలు అంశాలపై డాక్టర్ ఎన్టీయార్ వైద్య విశ్వ విద్యాలయంలో చర్చించారు.

ఈ సందర్భంగా నర్సింగ్ విద్యా రంగాన్ని మెరుగుపర్చేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు సమస్యలకు ఈ సమావేశంలో పరిష్కారాలు కనుగొన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని పలు సమస్యలకు పరిష్కారాలను కోరారు.

వివిధ కారణాల వల్ల ప్రతి ఏడాదీ నవంబరులో జరుగుతున్న ప్రవేశాలకు చరమగీతం పాడి జులై నాటికి ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. నర్సింగ్ కాలేజీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని ఈ నిర్ణయం పరిష్కరిస్తుందంటూ అసోసియేషన్ స్వాగతించింది. 2025-26 విద్యా సంవత్సరంలో నర్సింగ్ కామన్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ పరీక్షను ప్రతి ఏడాదీ జూన్ రెండో వారంలో నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం అధికారుల్ని ఆదేశించారు.

ఈ మేరకు ప్రవేశాలకు సంబంధించిన ప్రక్రియను ఏప్రిల్ లో మొదలు పెట్టి జులై నాటికి పూర్తి చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో బియస్సీ (నర్సింగ్) కోర్సుల్ని అందించే కాలేజీల్లో ప్రతి ఏటా దాదాపు 13,000 ప్రవేశాలు జరుగుతాయి. ఇట్టి ప్రవేశాలకు కామన్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ లో జరుగనుంది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్, రాష్ట్రాల స్థాయిలో జరిగే ఎంసెట్ వంటి పోటీ పరీక్షల ద్వారా నర్సింగ్ విద్యలో ప్రవేశాలు చేస్తున్నారు.

పలు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ మార్కులాధారంగా ప్రవేశాలు జరుగుతున్నా అది నర్సింగ్ విద్య చదివే వారి ప్రయోజనాలకు అవరోధంగా మారుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. బైపిసి గ్రూపుతో ఇంటర్ లో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు ఆన్ లైన్ లో నిర్వహించే కామన్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది.

జిఎన్ ఎం నర్సింగ్ కోర్సుల్లో కూడా ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్లు చేపట్టేందుకు చట్టబద్ధమైన బోర్డ్ ఆఫ్ ఎక్జామినేషన్స్ ను ఏర్పాటు చేయాలన్న సూచనను మంత్రి అంగీకరించి తగు చర్యల్ని చేపట్టాలని ఆదేశాలిచ్చారు.



మూడేళ్ల వ్యవధితో కూడిన జిఎన్ ఎం నర్సింగ్ కోర్సులకు వార్షిక బోధనా రుసుం రూ.15,000, నాలుగేళ్ల పాటు సాగే బియస్సీ(నర్సింగ్) కోర్సులకు రూ.19,000 గా మాత్రమే నిర్ధారించడం వల్ల నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బోధనా రుసుంను నిర్ధారించడానికి అనుసరిస్తున్న విధివిధానాల్ని క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవిక దృక్పథంతో ఈ విషయాన్ని పునఃసమీక్షించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు.

నర్సింగ్ కాలేజీల ఏర్పాటు, వాటి నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు ఆయా ప్రభుత్వాలు 52 జీఓలను విడుదల చేశాయని, దీని ఫలితంగా పరస్పర వైరుధ్యాలతో కూడిన పలు జీఓల వల్ల గందరగోళం నెలకొందని, వీటన్నిటినీ పరిశీలించి సులభతర దిశానిర్దేశం చేసే ఒక సమగ్ర జీఓను రూపొందించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ విషయాన్ని పరిశీలించిన మంత్రి మూడు నెలల్లో జులై మాసంలో సమగ్ర జీఓను రూపొందించేలా తక్షణ చర్యల్ని తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, వాటి నిర్వహణలపై పలు ఫిర్యాదులొచ్చిన నేపథ్యంలో ఆయా విద్యా సంస్థల పత్రాల పరిశీలనలో వెల్లడైన అంశాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసే నిరభ్యంతర సర్టిఫికెట్, కాలేజీలు నిర్వహించే ట్రస్టు/ సొసైటీల ఏర్పాటుకు సంబంధించిన పత్రాలు,

స్వంత భవనాల లభ్యత, నియమాల మేరకు పేరెంట్ ఆసుపత్రుల లభ్యత వంటి అంశాలకు సంబంధించిన పత్రాల్ని అధిక మోతాదులో ఆయా సంస్థలు సమర్పించని వైనాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ అసోసియేషన్ ప్రతినిధులకు వివరించారు.

నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, నాణ్యమైన విద్యను అందించడంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీకి అవకాశంలేదని, ఈ విషయాల్లో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. నిర్ధారించిన ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేయడం, పలు రకాలైన ఒత్తిళ్ల ద్వారా విద్యార్థుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని కాలేజీ యాజమాన్యాలపై ఫిర్యాదులొస్తున్నాయని, ఈ వైఖరిని మార్చుకోవాలని మంత్రి హెచ్చరించారు.

విద్యా సంవత్సరాన్ని నవంబరుకు బదులుగా జులైలోనే ప్రారంభించడానికి అంగీకారం కుదిరినందున ఇటీవల జరిగిన పత్రాల పరిశీలనలో పలు అంశాలకు సంబంధించి వెల్లడైన లోపాల్ని ఆయా సంస్థలు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సవరించుకోవాలని, లేకుంటే ప్రవేశాలకు అనుమతించేది లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

20 ఏళ్ల తర్వాత నర్సింగ్ కాలేజీల యాజమాన్యాలతో పలు విషయాలపై చర్చించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసి, పలు సమస్యలకు పరిష్కారాలు చూపినందుకు నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆశయాల మేరకు నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించేందుకు తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని వారు హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో హైపవర్ కమిటీ నూతన అధ్యక్షులు, మాజీ హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి మరియు డిఎంఇ డాక్టర్ నర్సింహం, రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సెక్రటరీ సుశీల, హెచ్ పిసి కార్యదర్శి వేణికళ, డిఎంఇ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కార్మికులే నిజమైన వారియర్స్

మొదటి పేజీ తరువాయి..
పలకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి యంత్రాల పనితీరుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.

దేశ ఇంధన భద్రతను పరిరక్షించడంలో కీలకమైన బొగ్గు ఉత్పత్తిలో భాగస్వామ్యమై పైగా బొగ్గు నుంచే ఉత్పత్తి అవుతోందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మైనింగ్ కార్యకలాపాల్లో సుస్థిరత సాధించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. సరైన పద్ధతిలో ప్రణాళికా బద్ధంగా గనుల మూసివేత చేపడుతున్నామన్నారు.





అహర్నిశలు కృషి చేస్తున్న కార్మికులు, మహిళా ఉద్యోగులను ఆయన ప్రశంసించారు. అనంతరం, కార్మికులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. వారితో కలసి సెల్ఫీలు దిగారు. గెవరాలో.. మియావాకి పద్ధతిలో పైలట్ ప్రాజెక్టులో చెట్లను పెంచిన ప్రదేశాన్ని సందర్శించారు. కార్మికులు, ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు.

దేశంలో ఇంధన భద్రత కల్పించడంలో బొగ్గు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, దేశంలోని విద్యుత్ అవసరాల్లో 70 శాతానికి

గెవరా గని దేశానికే తలమానికమని కేంద్ర మంత్రి కితాబిచ్చారు. దేశ ఇంధన అవసరాలను తీర్చడంలోనూ ఈ గని కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ వినియోగం పెరిగిందని, దీనికి అనుగుణంగా, బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల కష్టం వల్లే నిరంతరం విద్యుత్ సరఫరా అందజేయగలుగుతున్నామని వివరించారు.

మంత్రితో పాటు కోలిండియా లిమిటెడ్ చైర్మన్ పీఎం ప్రసాద్, బొగ్గు శాఖ జాయింట్ సెక్రటరీ బీపీ పాటి, ఎస్ఈసీఎల్ సీఎండీ హరీశ్ దుహాన్ తదితరులు పాల్గొన్నారు.




## బదిలీలు రెండు నెలలు వాయిదా?

- **ఒక అవకాశం ఇవ్వాలనుకుంటున్న బాబు?**
- **మహానాడు ఏర్పాట్లు, నామినేటెడ్ పదవుల ఎంపిక మరో కారణమా?**

**అమరావతి:** భారీ స్థాయిలో చేపట్టాలనుకున్న ఐఏఎస్, ఏపిఎస్ బదిలీలు మరో రెండు నెలలు వాయిదా పడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న అధికారులను తానే ఎంపిక చేసినందున, వారికి మరో రెండునెలలు అవకాశం ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దానికితోడు ప్రతిష్టాత్మకమైన మహానాడు ఏర్పాట్లు, ఆలోగా నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ఉన్నందున వాటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. దీనితో మరో రెండు నెలలు ఐఏఎస్, ఐపిఎస్ బదిలీలు జరగకపోవచ్చని చెబుతున్నారు. నిజానికి ఈ శుక్రవారం తర్వాత ఎప్పుడైనా బదిలీ ఉత్తర్వులు రావచ్చన్న ప్రచారం జోరుగా సాగిన విషయం తె లిసిందే. ఆ మేరకు సీఎస్‌తో కలసి రెండుసార్లు కసరత్తు చేశారన్న ప్రచారం కూడా వినిపించింది.

ఇదిలాఉండగా.. ముఖేష్‌కుమార్ మీనా, శిసోడియా వంటి సీనియర్ ఐఏఎస్‌లకు ప్రత్యామ్నాయం కూడా కనిపించటం లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. బీసీ అధికారులకు కీలక పోస్టింగులు ఇవ్వడం ద్వారా ఇది బీసీల ప్రభుత్వం అన్న సంకేతాలివ్వడమే ప్రభుత్వ ధ్యేయమంటున్నారు. ఆ కోణంలో కూడా ఎంపిక ప్రక్రియకు, సమయం తీసుకుంటున్నట్లు అధికారవర్గాలు విశ్లేషిస్తున్నాయి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

09

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శుక్రవారం 11, ఏప్రిల్ 2025 ॥


# అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా

### -అర్జున్ సన్నాఫ్ వైజయంతి

అర్జున్ సన్నాఫ్ వైజయంతి అందరినీ కనెక్ట్ అవుతుందని సినీ హీరో కళ్యాణ్రామ్ చెప్పారు. నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రానికి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించగా, విజయశాంతి హీరో తల్లిగా కీలక పాత్ర పోషిస్తుంది. తల్లీ కొడుకుల అనుబంధం ఈ సినిమా ప్రధానాంశం. మ్యాజిక్ ని క్రియేట్ చేసింది, ఈ చిత్రానికి సోహైల్ ఖాన్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ ప్రముఖ పాత్రల్లో కనిపిస్తారు. ఇప్పటికే హ్యూజ్ సెన్సేషన్ సృష్టిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కానుంది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విజయశాంతి మాట్లాడుతూ కళ్యాణ్ రామ్ బాబు తల్లి గురించి చాలా అద్భుతంగా చెప్పాడని, తను విలువలు ఉన్న మనిషి, క్రమశిక్షణ గల మనిషి అని కొనియాడారు. తల్లీకొడుకుల అనుబంధంతో ఉన్న ఈ సినిమాని చాలా అద్భుతంగా చేశాడని అన్నారు.

హీరో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ తనను ఆదరిస్తున్న



గురువారం చిత్తూరులో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో సినిమా సెకండ్ సింగిల్- ముచ్చటగా బంధాలే సాంగ్ ని లాంచ్ చేశారు. రఘు రామ్ సాహిత్యంతో కూడిన ఈ పాట తల్లి స్వభావాన్ని హైలైట్ చేస్తుంది, ఆమె తన కొడుకు విజయం సాధించాలనే కలలను సాకారం చేసుకుంటూ, అతనికి నిరంతరం ప్రోత్సాహాన్ని అందిస్తుంది. అదే సమయంలో కొడుకు తన తల్లిని సంతోషంగా, గర్వంగా ఉంచేందుకు ఎంతో ప్రయత్నిస్తాడు. తల్లి-కొడుకుల బంధంతో పాటు, ఈ పాట కళ్యాణ్ రామ్ ప్రేమ వైపు ఒక గ్లింప్స్ అందిస్తుంది, హరిచరణ్ సోల్ ఫుల్ వాయిస్ ఈ పాట ఒక అందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని, ఒక అమ్మ ప్రాణాన్ని పణంగా పెట్టి ఒక బిడ్డకి జన్మనిస్తుందని, మనం వేసే ప్రతి అడుగు అమ్మ నేర్పిందేనని, అలాంటి అమ్మలని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆ బాధ్యత కోసం ఎంత త్యాగం చేశామో చెప్పేదే అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా అన్నారు. హీరోయిన్ సాయి మంజ్రేకర్ మాట్లాడుతూ కళ్యాణ్ రామ్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. డైరెక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ తల్లి కొడుకుల మధ్య ఎమోషన్స్ను ఈ సినిమాలో చూపిస్తామన్నారు.



# "మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు"

### హ్యాపీ న్యూస్ షేర్ చేసిన చిరంజీవి

సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో గాయపడిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం చిన్న కుమారుడు మార్క్ శంకర్ క్షేమంగా ఉన్నాడని మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేశారు. సింగపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మార్క్ శంకర్‌ను పరామర్శించిన తర్వాత ట్వీట్ చేశారు.

" మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు. అయితే ఇంకా కోలుకోవాలి. మా కులదైవమైన ఆంజనేయ స్వామి దయతో, కృపతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో, మళ్ళీ మామూలుగా ఎప్పటిలానే వుంటాడు." అని ట్వీట్ చేశారు.



# రామ్ చరణ్ చెప్పడం హ్యాపీగా అనిపించింది

టీవీ యాంకర్, హీరో ప్రదీప్ మాచిరాజు తాజా మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ తమను సపోర్ట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ సినిమాలో చాలా మంచి టీం తో కలిసి పనిచేసే అవకాశం దక్కిందని, ఈ చిత్రానికి రధన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చాడని, బాల్ రెడ్డి విజువల్స్ చాలా వండర్ ఫుల్ వుంటాయన్నారు. ప్రతి ఒక్కరు ఈ సినిమాని వోన్ చేసుకుని సొంత సినిమాలా వర్క్ చేశారన్నారు. ఈ సినిమాతో చాలామంది కొత్త నటులు, వివిధ వర్గాల వారు పరిచయం అవుతున్నారని, ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత వాళ్ళ పేర్లు చాలా గట్టిగా వినిపిస్తాయన్నారు. నితిన్ భరత్ ఈ సినిమాతో పరిచయం అవుతున్నారని, సరికొత్త స్టైల్ ని స్క్రీన్ పై చూపించబోతున్నారన్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సపోర్టుతో తొలి అడుగు వేశామని, ఆయన సాంగ్ ని లాంచ్ చేయడం బలాన్ని ఇచ్చిందన్నారు. హీరోయిన్ దీపిక మాట్లాడుతూ తమ సినిమాని సపోర్ట్ చేసిన రామ్ చరణ్ గారికి థాంక్యూ చెప్పారు. డైరెక్టర్ భరత్ మాట్లాడుతూ రామ్ చరణ్ తమ సినిమాకి చాలా సపోర్ట్ చేశారన్నారు.



# ఓటీటీలోకి వచ్చేస్తోన్న వీరుడి కథ

బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన విక్కీ కౌశల్ 'ఛావా' మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 11 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు 'నెట్ ఫ్లిక్స్' తెలిపింది. బాలీవుడ్ స్టార్ హీరో విక్కీ కౌశల్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'ఛావా'.

ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. 'ఛావా' ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని ఓటీటీ ఆడియన్స్‌తో పాటు మూవీ లవర్స్ సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి ఎదురుచూపులకు చెక్ పెడుతూ ఈ నెల 11 నుంచి మూవీ స్ట్రీమింగ్ అవుతుందని ప్రముఖ ఓటీటీ 'నెట్ ఫ్లిక్స్' వెల్లడించింది.

ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టర్‌ను పంచుకుంది. బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డులు కొల్లగొట్టిన 'ఛావా' ఓటీటీలోనూ రికార్డులు కొల్లగొట్టడం ఖాయమని సినీ ప్రియులు అంటున్నారు.

### రికార్డు కలెక్షన్లు

శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక తమ నటనతో మెప్పించారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ మూవీని దినేశ్ విజన్ నిర్మించారు. దాదాపు రూ.130 కోట్లతో తెరకెక్కిన 'ఛావా' రూ.800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. ఈ ఏడాదిలో బాలీవుడ్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సొంతం చేసుకున్న చిత్రంగా నిలిచింది. సినిమాలో అక్షయ్ ఖన్నా, డయానా పెంటీ, అశుతేష్ రాణా, దివ్య దత్తా, వినీత్ కుమార్ సింగ్, సంతోష్ జువేకర్, కిరణ్ కర్మాకర్, అలోక్ నాథ్ తదితరులు కీలక పాత్రలు పోషించగా ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చారు. సినిమా చూసిన చాలామంది ఆడియన్స్ కన్నీళ్లు, స్లోగన్స్‌తో బయటకు వచ్చారు. ఫిబ్రవరి 14న మూవీ రిలీజ్ కాగా చాలా రోజుల వరకూ థియేటర్లలో హిస్టారికల్ మేనియా కనిపించింది.



# ఏప్రిల్ 14న హిట్ ది థర్డ్ కేస్ ట్రైలర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని, శైలేష్ కొలను వాల్ పోస్టర్ సినిమా హిట్: The 3rd Case నుంచి మరో అప్డేట్ ఇచ్చారు. ఈ నెల 13న ట్రైలర్ లాంచ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. హిట్ ది 3rd కేస్ మ్యూజిక్ ప్రమోషన్స్ లీడ్ పెయిర్ రొమాంటిక్ సాంగ్‌తో ప్రారంభమయ్యాయి. నాని, శ్రీనిధి శెట్టి ఈ పాటలో డాజ్లింగ్ కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు.

డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. ఈ రోజు, మేకర్స్ సెకెండ్ సింగిల్ - అబ్కీ బార్ అర్జున్ సర్కార్ రిలీజ్ చేశారు. ఈ పాట అర్జున్ సర్కార్ పాత్రకు ప్రాణం పోసింది. ఇది అతని వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది, ఈ సాంగ్ అతని ఫెరోషియస్ ఎనర్జీని సూచిస్తోంది. అతను తన శత్రువులకు పీడకల, తప్పుకు ప్రతీకారం తీర్చుకునే కఠినమైన తత్వాన్ని కలిగి ఉంటాడు.

కృష్ణకాంత్ రాసిన సాహిత్యంతో అతని పాత్ర సారాంశాన్ని పాట ద్వారా అద్భుతంగా చూపించారు. మిక్కీ జె మేయర్ ఆకట్టుకునే ట్రాక్‌ను, ఎలక్ట్రిఫైయింగ్ ఆర్కెస్ట్రేషన్ తో కంపోజ్ చేశారు, అనురాగ్ కులకర్ణి డైనమిక్ వాయిస్ సాంగ్‌ని మరోస్థాయికి తీసుకెళుతుంది. నాని కమాండింగ్ ప్రజెన్స్, సాంగ్‌లో ఇంటెన్స్ ఎనర్జీని నింపు తుంది. అర్జున్ సర్కార్ ఎసెన్స్‌ని కంప్లీట్‌గా ప్రజెంట్ చేసే అడ్రినలిన్-చార్జ్డ్ యాంథమ్‌ని క్రియేట్ చేస్తోంది. సాను జాన్ వర్గీస్ మ్యాజికల్ కెమెరా వర్క్ అందిస్తూ, ప్రతి మూమెంట్‌ని అద్భుతంగా తీర్చిదిద్దాడు, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్‌గా ఉన్నారు.



# విజయ్ సేతుపతి పాన్ ఇండియా సినిమాలో టబు

ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, పూరి కనెక్ట్స్ తో అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో నటి టబు క్రూసియల్ రోల్ లో కనిపించనున్నారు. డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌ను ఇటీవలే అనౌన్స్ చేశారు. ఉగాది శుభ సందర్భంగా ప్రకటించిన ఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ తమ బ్యానర్ పూరి కనెక్ట్స్ పావు గ్రాండ్ లో నిర్మాణం చేస్తున్నారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథ ని రాశారు. ఇందులో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్ లో చూడబోతున్నారు. చాలా రకాలుగా ఎక్సయిట్మెంట్ పెంచుతూ, యాక్ట్రెస్ టబు ఈ చిత్రంలో చాలా కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. సెలెక్టెడ్ రోల్స్ కి పాపులరైన టబు, ఈ పాత్ర, కథాంశం నచ్చి వెంటనే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగం కావడానికి అంగీకరించారు. ఈ సినిమా జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. త్వరలోనే ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, సిబ్బందిని మేకర్స్ అనౌన్స్ చేశారు.


Published by Bodepudi Venkata Subbarao Managing Director on behalf of Mahanadu Media pvt ltd. Editor: Marthi Subrahmanyam Phone: 9705311144